PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

సాధన భాస్కర్ లవణ్
అన్ని విధములైన ఉదరవ్యాధులకు
సాధన ఔషధాలయ - ఢాకా
హైదరాబాద్ (ఏ.పి.)

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

త్వరలో! పద్మవ్యూహం
రచన: బి. ఇన్నారెడ్డి M.Sc.
ఇంద్రపుష్పాంజలి - ఆంధ్రదేశ కుసుమం!
నిర్మాణం: శ్రీరామా

ఉదయం ** విజయవాడ సోమవారం 9-4-1973 Regd.H No 506 THE ANDHRA PATRIKA సంపుటి 60 సంచిక 8 6 పుటలు వెల 16 పైసలు

ప్రగాఢమైనప్రజాభిప్రాయంతప్పించుకొనడంఎవరికీసాధ్యంకాదు

మాజీముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

రాష్ట్ర సంక్షోభంపై తాము హైదరాబాద్‌లో జరిపిన చర్చలను గురించి ప్రధానికి తెలుపగలమని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 8:

ఏ సమస్య పరిష్కారానికైనా, ప్రజా హృదయాలను చూరగొనవలసి వుంటుందని, ప్రగాఢమైన ప్రజాభిప్రాయాన్ని తప్పించుకోటానికి ఎవరికీ సాధ్యపడదని మాజీముఖ్యమంత్రి, ఆరవ ఆర్థిక విచారణ సంఘం అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ రాత్రి సోమాజిగూడాలోని తమ బసలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు

రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యను గూర్చి అయిదు రోజులుగా వివిధ తరహా ప్రతినిధులతో సంప్రతింపులు జరిపిన శ్రీ బ్రహ్మానందరెడ్డి చాలా మందితో తాము మాట్లాడి వారి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామనీ, వాటిని తెలుసుకోవడం చాలా మంచిదని అన్నారు ప్రజలయొక్క ప్రగాఢమైన అభిప్రాయాన్ని తెలుసుకుని వారి కోర్కెలను వీలయినంత వరకు తీర్చడానికి యత్నం చేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

అతుకులబొంత ఏర్పాట్లు ఎంతమాత్రము తగవనీ, శాశ్వతమైన పరిష్కారాన్ని సర్వజనామోదయోగ్యంగా సాధించాలని తాము ఇదివరకు చెప్పిన మాటలనే పునర్ధరణ చేస్తున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ బి వి సుబ్బారెడ్డి పూర్తి వెలుపల ప్రభుత్వ అతిథి గృహంలో నిన్న వచ్చి బసచేసి వున్నారని, ఈ వాళ తాము వెళ్ళి వారిని కలుసుకున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి బదులు చెప్పారు తాము ఇక్కడ తెలుసుకున్న విషయాన్నింటినీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఎరుక పరచ గలమన్నారు

డాక్టర్ చెన్నారెడ్డి ఏర్పాటు ఒక్కటే శాశ్వత పరిష్కార మార్గం కాగలదని చెప్పిన సూచనకు సంబంధించిన ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి బదులు చెబుతూ ఉభయప్రాంతాలా అట్టి లభిప్రాయం వెల్లడిస్తున్నారని, ఏ సమస్య పరిష్కారానికి గాని ప్రజల యొక్క హృదయ పూర్వక సహకారం అవసరమని, వారి అభిప్రాయాన్ని ఎవరూ త్రోసిరాజలరని అన్నారు ఒక అభిప్రాయాన్ని తెలుసుకొనటానికి, అవసరమైతే అభిప్రాయాలు మార్చుకోమని చెప్పటానికి, అందుకు యత్నించటంలో తప్పులేదన్నారు మీ అనుచరులకు ఏమి సలహా ఇచ్చారనే ప్రశ్నకు బదులుగా తమకు సహచరులేకాని, అనుచరులు లేరని, వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని, తమ అభిప్రాయాలు వారికి

[మిగతా 2 వ పేజీలో]





చోగ్యాల్ అభ్యర్థనపై

సిక్కిం పరిపాలనా బాధ్యత భారత ప్రభుత్వంచే స్వీకారం

గాంగ్‌టక్, ఏప్రిల్ 8 సిక్కిం పరిపాలనా బాధ్యతను భారత రాజకీయ వ్యవహారాల అధికారి శ్రీ కె ఎస్ బాజపాయ్ నేడు చేబట్టారు

సిక్కింలోని పరిస్థితిని పరిశీలించడానికి చోగ్యాల్ అభ్యర్థనపై కొద్ది రోజుల క్రితం ఇక్కడకు వచ్చిన భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్ నేటి సాయంకాలం పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని వెల్లడించారు

సిక్కిం పరిపాలనా బాధ్యతను భారతీయ అధికారులు చేబట్టాలని సిక్కిం రాజు భారతీయ రాజకీయ అధికారి ద్వారా భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక లేఖ వ్రాసిన దరిమిలా ఈ పరిణామం సంభవించింది. సిక్కిం పరిపాలనా వ్యవస్థ ఆధిపతిగా నియమించడానికి ఒక భారతీయ అధికారిని పంపవలసినదిగా కూడా చోగ్యాల్ తన లేఖలో కోరారు ఆ అధికారి వచ్చే వరకు శ్రీ బాజపాయ్ ఆ హోదాను నిర్వహిస్తారు.

యావత్ సిక్కిమ్‌లో శాంతిభద్రతల నిర్వహణ బాధ్యతను చేబట్టవలసినదిగా చోగ్యాల్ తన లేఖలో భారతప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

నేటి సాయంకాలం పత్రికా గోష్ఠిలో శ్రీ బాజపాయ్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ సంక్షోభానికి తీసిన రాజకీయ సంస్కరణల ఉద్యమము ప్రారంభమయినప్పటినుండీ, దరిమిలా చోగ్యాల్ అభ్యర్థన అందినప్పటినుంచి పరిపాలనా యంత్రాంగం విచ్ఛిత్తి కాకుండా శాంతియుత పరిష్కారం సాధ్యపడగలదని భారతప్రభుత్వం ఆశించినదన్నారు. అయితే ఇది సాధ్యం కాలేదని ఆయన అన్నారు.

సిక్కిం అవసరాలకు ఆదుకోవాలన్నది భారతప్రభుత్వము ఆకాంక్ష అయినందువల్ల శాంతి భద్రతలు, సామరస్యం దృష్ట్యా చోగ్యాల్ అభ్యర్థనను పాటించడానికి ఒప్పుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

పరిపాలనా బాధ్యతను భారతప్రభుత్వము చేబట్టాలని సిక్కింలోని అన్ని రాజకీయ వర్గాలు అర్జీలు పెట్టుకున్నవని ఆయన అన్నారు.

సిక్కిం దర్బారు పోలీసు కమిషనరు, ఆయన పోలీసు దళం యావత్తు కూడా ఇప్పుడు భారత సైనికాధికారి అజ్ఞానుసారం క్రిందకు రావటం జరిగింది. చోగ్యాల్ అభ్యర్థన మేరకు శాంతి పరిరక్షణ బాధ్యతను సైన్యం ఈవరకే చేబట్టింది రాజకీయ సమస్యలు సహా ఇతర సమస్యలన్నింటినీ దీర్ఘకాలిక పరిష్కారాన్ని కనుగొనడంలో దర్బారీకు తాము సాయపడ దలచుకొన్నామన్నారు

మొదట శాంతిభద్రతల సమస్యను పరిష్కరించవలసి ఉన్నదని, పరిస్థితి ఉద్రిక్తత తగ్గిన తరువాత మొత్తంమీద సమస్యల పరిష్కరణ వంటి సమస్యలను పరిష్కరించవచ్చునని ఆయన తెలిపారు

పరిపాలనా యంత్రాంగాన్ని భారతప్రభుత్వం చేబట్టిన వార్త రాగానే అన్ని రాజకీయ వర్గాలలో ఒక విధమైన పూరట ఎంతో వ్యక్తమవుతోంది

గాంగ్‌టక్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా వేలాది ప్రజలు గాంగ్‌టక్ చేరుకొని చోగ్యాల్ రాజప్రాసాదాన్ని ఘెరావో చేద్దామనుకుంటున్న తరుణంలో నేటి పరిణామాలు సంభవించాయి.

బి. వి. సుబ్బారెడ్డితో బ్రహ్మానందరెడ్డి చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 ఆరవ ఆర్థిక విచారణ సంఘం అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రత్యేకాంధ్ర రాష్ట్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ బి వి సుబ్బారెడ్డివి మిరాలంలో అతిథి గృహంలో ఇవాళ ఉదయం ఇక్కడ కలుసుకున్నారు

ఆంధ్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలనే గట్టి కోరికలో ఉన్నారు కాబట్టి వారి కోర్కె నెరవేర్చాలని శ్రీ సుబ్బారెడ్డి గట్టిగా చెప్పినట్లు తెలుస్తున్నది

తెలంగాణా నాయకులు నిర్నిబంధమైన ప్రతిపాదన చేస్తే దానిని తాము ఆంధ్రప్రజల ఎదుట ఉంచగలవనీ, అయితే ఏర్పాటుగాని, సమైక్యతగాని ప్రజల అభిష్టానుసారం నిర్ణయించాలని శ్రీ సుబ్బారెడ్డి శ్రీ బ్రహ్మానందరెడ్డికి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

శ్రీ సుబ్బారెడ్డి నేటి ఉదయం శ్రీ బ్రహ్మానందరెడ్డితో గంటసేపు సమాలోచనలు చేశారు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత సమస్యను గురించి వారుభయులూ ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకున్నారు.

మాజీమంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణ మూర్తి నాయుడు ఈ రోజు ఉదయం శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని, ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చర్చలు జరిపారు.

ఆంధ్ర సమస్య గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీలో అయిదుతో జరపాలు జరుపుతున్న సంభాషణలు ఇవాళ రాత్రికి ముగుస్తాయి శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి ఢిల్లీ వెడతారు.

ఏర్పాటు ఆంధ్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి వి సుబ్బారెడ్డి రేపు ఇక్కడి నుంచి బయలుదేరి కోయింబటూరు వెడతారు.

ఢిల్లీ నుంచి పి. వి. రాక

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు కేంద్ర నాయకులతో సంప్రదింపులు జరిపి ఢిల్లీ నుండి నిన్నరాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు. ఢిల్లీ చర్చలు గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏమీలేదని ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు. ఈసాయంత్రం ఆరవ ఆర్థిక విచారణ సంఘం అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని తాము కలిసికోబోతున్నట్లు శ్రీ నరసింహారావు తెలియజేశారు.

భారత్, హంగరీ మధ్య ఇతోధిక సహకారం

ఒప్పందంపై ఉభయ దేశాల సంతకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : లోహశాస్త్రం, బొగ్గు గనులు, విద్యుత్ పరిశ్రమ, భారీ ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్లు, వ్యవసాయరంగాలలో యితోధిక సహకారానికి సంబంధించిన ఒప్పందంపై భారత్, హంగరీ నిన్న సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందంవల్ల ఉభయ దేశాల మధ్య వాణిజ్యం పెరగగలదని భావించబడుతున్నది.

ఆగస్టు 14 నుంచి పాక్ రాజ్యాంగం అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 ఈ సంవత్సరం ఆగస్టు 14వ గాని, లేదా పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో నిర్ణయించిన అంతకుముందు తేదీ నుండి గాని ఇస్లామిక్ పాకిస్తాన్ రిపబ్లిక్ రాజ్యాంగం అమలులోకి రావాలని పాక్ జాతీయ సమావేశ నేటిరాత్రి నిర్ణయించినట్లు పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది

రాజ్యాంగంలోని 265వ అధికరణకు ఒక సవరణ ద్వారా జాతీయ శాసన సభ యీ నిర్ణయం చేసింది నేటిరాత్రి జాతీయ శాసన సభ సమావేశాలలో రాజ్యాంగం అధికరణపై తిరిగి చర్చ ప్రారంభమైంది.

యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్షం జాతీయ శాసన సభ బహిష్కరణను కొనసాగిస్తూనే వుంది. ప్రతిపక్షాలు లేకుండానే జాతీయ శాసన సభ నేడు రాజ్యాంగం బిల్లులో అనేక అధికరణలను ఆమోదించింది.

వంశధార ప్రాజెక్టు

గవర్నరుకు లక్ష్మణదాసు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 : శ్రీకాకుళం జిల్లాలో, నీటి పారుదల సౌకర్యం కలుగజేయటానికిగాను, వంశధార ప్రాజెక్టు నిర్మాణం శీఘ్రంగా పూర్తి చేయటానికి, విరివిగానిధులు కేటాయించాలని మాజీ మంత్రి, శ్రీ లంకలపల్లి లక్ష్మణదాసు, నిన్న రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌ని అభ్యర్థించారు.

శ్రీ లక్ష్మణదాస్, గవర్నర్‌కు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ, మద్దువలస ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి, పీపురుపల్లి తాలూకా, రేయాం సగ్ తాలూకాలలో శాశ్వత కరువు నివారణకు దోహదం చేయాలని కోరారు.

వంశధార, నాగావళి, సువర్ణముఖి, వేగావతి, చంపావతి, మహేంద్రతనయ, గోముఖి బాహుదానదులనుండి, లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యాలు కలుగజేయటానికి, పథకాలు రూపొందించాలని, ఆయన సూచించారు.

శ్రీకాకుళంజిల్లాలోని గిరిజన ప్రాంతాలలో మరో జనసమర మిల్లు నిర్మించాలని కోరుకలింగపట్నం, బారువాలలో గంజాయి సరులను అభివృద్ధి చేయాలని, విజ్ఞప్తి చేశారు.

కడపజిల్లా కలెక్టర్ బదిలీ అవసరం

శ్రీ ఐ బి రామకృష్ణారావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 : ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

"కడపలోని ఎస్. జి. ఒ. ల తాత్కాలిక భవనాన్ని ఈ నెల 4న నేను సందర్శించాను. డిశంబరు 19న అక్కడే సి. ఆర్. పి. వారు అమానుషంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులపై న్యాయవిచారణ ప్రారంభమయినందువల్ల దానిని గురించి ఈ గడలో నేను వ్యాఖ్యానించడం యుక్తంకాదు. కాని కాల్పుల సంఘటన సమయంలో ప్రత్యక్ష సాక్షులయిన లేదా బాధితులయిన ఉద్యోగులు తమ పక్షపాతం లేదా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టరు శ్రీ వి. చంద్రమౌళి అధ్యక్షతన ఉన్నతవరకు దర్యాప్తు సంఘం ముందు సాక్ష్యం యివ్వడానికి చాల భయపడుతున్నారు. శ్రీ చంద్రమౌళి వెంటనే అక్కడ నుండి మరొక చోటికి మార్చకపోయినట్లయితే దర్యాప్తు సంఘం నిజానిజాలను తెలుసుకోవడంలో విజయమవడం కష్టమవుతుంది. కలెక్టర్‌ను వెంటనే బదిలీ చేయడం వల్ల ప్రజలు న్యాయానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తాము న్యాయం పట్ల చిత్తశుద్ధితో కూడిన నమ్మకాన్ని కలిగి ఉన్నామన్న భావాన్ని ఉద్యోగులకు, తదితరులకు ప్రభుత్వం కలుగజేయాలని కోరుతున్నాను".

బంగ్లా అధ్యక్షుడుగా సంజాద్ చౌధురి

పోటీలేకుండా ఎన్నిక

రావల్పిండి, ఏప్రిల్ 8 : శ్రీ అబూసయీద్ చౌధురి నేడు బంగ్లాదేశ్ అధ్యక్షుడుగా పోటీలేకుండా ఎన్నికయ్యారు. శాసన అయిదు సంవత్సరాలపాటు ఆ పదవిలో వుంటారు.

నామినేషన్ల దాఖలుకు నేటి 11 గంటల వరకు గడువు వుండగా శ్రీ చౌధురిపేరిట మొత్తం మూడు నామినేషన్లు దాఖలయినాయి. ఆవామీలీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ జిల్లుర్ రహిమాన్, సంఘటన కార్యదర్శి శ్రీ అబ్దుల్ రజాక్, ప్రధాన సచేతక్ షా మొయ్జుద్ హుస్సేన్ వాటిని దాఖలు చేశారు.

"రాష్ట్ర శాసన సభను వెంటనే రద్దు చేసి ఎన్నికలు జరిపించాలి"

జై ఆంధ్ర మహాసభ తీర్మానం :

ప్రజాప్రతినిధుల రాజీనామాకు అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, ఏప్రిల్ 8 ఆంధ్రప్రదేశ్ శాసనసభను వెంటనే రద్దు చేసి ఎన్నికలు జరిపించాలని శ్రీ గౌతు లచ్చన్న ప్రతిపాదించిన తీర్మానాన్ని, ప్రత్యేకాంధ్ర రాష్ట్రం పట్ల కేంద్రం మొండి వైఖరిని నిరసిస్తూ ప్రజాప్రతినిధులంతా వెంటనే రాజీనామాలు చేయాలని స్వతంత్రపార్టీ (రాజంపేట) ఎం. ఎల్. ఏ. శ్రీ బి. రత్నసభాపతి ప్రవేశపెట్టిన మరొక తీర్మానాన్ని నేడు యిక్కడ జై ఆంధ్ర మహాసభ ప్రతినిధుల సమావేశం ఏకగ్రీవముగా ఆమోదించింది.

శ్రీ రత్నసభాపతి తన తీర్మానంతో పాటు, శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. మొదటి తీర్మానాన్ని శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి (ఎం. పి) సమర్థించారు. రెండవ తీర్మానాన్ని శ్రీ ఎస్. వీరాచారి బలపరచారు. గత 5 మాసాలుగా సాగుతున్న ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని ఏదో కొద్దిమంది సమైక్యవాదులు కూడకట్టుకొని అణచివేయచూడడం శ్రీమతి ఇందిరా గాంధి చేస్తున్న నిరర్థకమైన ప్రయత్నమని శ్రీ గౌతులచ్చన్న తీవ్రంగా ఖండించారు. శాసన సభ రద్దుకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న పార్టీలో ప్రజలు ప్రయత్నం చేయాలని ప్రముఖ వక్తలంతా ఉద్ఘాటించారు

మహిళల తరపున శ్రీమతి ముళ్లపూడి కామేశ్వరమ్మ మాట్లాడుతూ తాము గద్దె ఎక్కించిన శ్రీమతి ఇందిరాగాంధిని తిరిగి ఎదిరించడానికి సాధనమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చేసే ప్రయత్నాలు నివారించకా తప్పదని ఆయన ప్రకటించారు

సభకు అధ్యక్షత వహించిన శ్రీ తెన్నేటి విశ్వనాథం (సంగిశ్రూ, కొత్తగా ఏర్పాటైన జైఆంధ్రఫ్రంట్‌నుంచి నిర్మాణాత్మకమైన కార్యక్రమం కోసం తెలుగుభాష మాట్లాడే ఉభయప్రాంతాల ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారని, కీలక తరుణంలో ఇక్కడ చేసే తీర్మానాన్నింటినీ శ్రీఘ్రగతిని అమలు జరుపడానికి ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ప్రజావెల్లడను నిర్మరించడానికి ప్రయత్నిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొండి వైఖరిని ఖండిస్తూ ఒక తీర్మానం, శాసన సభ్యులంతా రాజీనామా చేయాలని కోరుతూ మరొక తీర్మానం సభలో ఆమోదింపబడ్డాయి. కమ్యూనిస్టు పార్టీ మినహా కొన్ని ఇతర మితవాద ప్రతిపక్షాలకు చెందిన వారే కాక, కొందరు వర్తకులు కూడా ప్రతినిధులుగా ఈ సభకు హాజరయ్యారు.

కొన్ని రాజకీయ పక్షాల విధానాన్ని ఒక ప్రతినిధి వివర్మించడానికి ప్రయత్నించగా, ఆవ్వోనిక్షులైన ప్రేక్షకులలో కొందరు దానికి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. దీనిని పరస్పర నిందారోపణలు చేసుకునే దోరణులకు కొత్తగా ఏర్పడిన ఫ్రంట్ పూనుకొనరాదన్న హెచ్చరికగా తీసుకోవచ్చు.

అయితే 1969 లో రాష్ట్ర విభజన కోరుతూ తెలంగాణాలో సంభవించిన ప్రజా పెల్లుబుకిన ఘటనగా ఏర్పడిన పార్టీ నాయకులు ఈ సభకు హాజరు కావడం గమనించదగిన విషయం. ఇది ఈ సభ ప్రాముఖ్యతను పెంచింది. హరిదాబు, భీమేశ్వరరావువంటి విద్యార్థి నాయకులు, తూర్పు గోదావరిజిల్లా ఆంధ్రోద్యమ నాయకులు కూడా హాజరయ్యారు.

తెలంగాణా నుంచి శ్రీ ఎస్. బి. గిరి ఎం.పి., తెలంగాణా ఎన్. జి. వో. సంఘం అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆనోమ్మహారావు, హనుమకొండకు చెందిన టి. పి. ఎస్. నాయకుడు శ్రీ రామచందర్, శ్రీ టి. పురుషోత్తమరావు ఎం. ఎల్. ఏ., వై. కృష్ణయ్య, రాజా ఎస్. బాలకృష్ణుని, విద్యార్థి నాయకులు

(మిగతా 2 వ పేజీలో)

బాసంది తిని ఆరుగురు ఆసుపత్రి పాలు

—కడపలో సంఘటన

కడప, ఏప్రిల్ 8: ఇక్కడ ఒక హోటలులో గత శుక్రవారం "బాసంది" తిని ఆరుగురికి పైగా ఉదరవ్యాధికి గురయ్యారు. వారిని చికిత్సకోసం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి మెరుగుగా ఉంది.

అభివృద్ధి పథకాల అమలులో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ

— రాష్ట్రపతి వివరణ

పనాజి, ఏప్రిల్ 8 పన్నుల వసూలు, పథకాల అమలు కార్యక్రమాలను వికేంద్రీకరించాలని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి నేడిక్కడ చెప్పారు.

ఆయా ప్రాంతాలలోని మునిసిపాలిటీలకు పంచాయతీలకు బాధ్యతలు అప్పగించడానికి ఈ పర్యటనవరకు ఈశాన్యరాష్ట్రాలకు తమ ప్రాంతాలలోని ప్రజల అవసరాలను గురించిపూర్తిగా తెలుస్తుందని ఆయన అన్నారు

వివిధ స్థాయిలలో వున్న ప్రజలు తమ విధులను సక్రమంగా నెరవేర్చితే తమ లక్ష్యమైన ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పూర్తిగా ఆచరణలోకి రాగలదని రాష్ట్రపతి పేర్కొన్నారు. గోవాలో వి మునిసిపాలిటీలు, పంచాయతీలు కలిసి తన గౌరవార్థం జరిపిన సత్కార సభలో మాట్లాడుతుటఆయన పై విషయాలు చెప్పారు.

పౌర, ఆర్థిక సమస్యల పరిష్కారంలో మునిసిపాలిటీలోను, పంచాయతీలోను ఎన్నుకొబడే ప్రతినిధులు రాజకీయ విబేధాలతో నిమిత్తం లేకుండా సమైక్యంగా కృషి చేయాలని శ్రీ వి. వి. గిరి ఉద్బోధించారు.

జై ఆంధ్ర ఫ్రంట్ కార్యవర్గం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, ఏప్రిల్ 8 : జై ఆంధ్ర ఫ్రంటు అధ్యక్ష వర్గంగా శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, జూవూడి యజ్ఞనారాయణలు నేటి మధ్యాహ్నం జై ఆంధ్ర మహాసభల చివరి సమావేశంలో ఎన్నుకున్నారు

వీరుగాక ఏడుగురు కార్యదర్శులు, ఏడుగురు ఉపాధ్యక్షులు, శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిని కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు ఫ్రంటు యొక్క నిబంధనలని రూపొందించే నిమిత్తము శ్రీ జి సి కొండయ్య కన్వీనరుగా 5 గురు సభ్యులతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించారు

ఇంకా ఉండగా, మహాసభకు పోటెత్తిన మహిళా ప్రతినిధులు అంతా చేరే సమావేశమై ఉద్యమాన్ని ఉధృతం చేయాలంటే ఫ్రంటు యొక్క జిల్లా సంఘాలలో స్త్రీలకు ఇతోధికమైన ప్రాతినిధ్యం ఇచ్చి తీరాలని తీర్మానించారు.

నేటి సాయంకాలం రాజమండ్రి పుర వీధులనుండి పెద్ద పూలరేగింపు జై ఆంధ్ర నినాదాలతో జరిగిన తరువాత సర్వజనమయమైదానంలో బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో శ్రీయుతులు శ్రీ తెన్నేటి విశ్వనాథం గౌతు లచ్చన్న ప్రభృతులు ఉద్యమాన్ని తీవ్రతరము చేయాలని ఉద్ఘాటించారు.

ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్ల గుర్తింపునకు చట్టం: విజయవాడ సభ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 8 : ప్రభుత్వం వైద్య వృత్తిలో గల ప్రయివేటు వైద్యులకు సహకారం చేయాలనికై వికేంద్రీకరణ సూచించిన సవరణలలో వెంటనే మార్పులు రూపొందించవలసిందిగా యిప్పుడు సమావేశమైన ప్రయివేట్ వైద్యుల ప్రత్యేక సమావేశం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గ్రామీణ ప్రాంతాలవారికి వైద్య సహాయం చేయటానికి ప్రభుత్వము తయారు చేసిన జాతీయ ఆరోగ్య పథకానికి మద్దతు ప్రకటిస్తూ, ఈ సమావేశం ఇంకొక తీర్మానం చేసింది. ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్లకు ఈ పథకంలో పాత్ర ఉండాలని ఆ తీర్మానంలో కోరారు.

గ్రామీణ ఆరోగ్య పథకానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతికూలత వ్యక్తం చేయటాన్ని విమర్శిస్తూ ఈ సమావేశం మరొక తీర్మానం చేసింది. ఏప్రిల్ 15వ తేదీన గ్రామీణ ఆరోగ్య దినంగా పాటించాలని ఈ తీర్మానంలో కోరారు.

ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్లను గుర్తిస్తూ చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏప్రిల్ 15వ తేదీన కొత్తగా దినంగా పాటించాలని కూడా వీరు తీర్మానించారు.

కుటుంబనియంత్రణ, మలేరియా నిర్మూలన మొదలయిన కార్యక్రమాలలో ప్రభుత్వానికి పూర్తి సహకారం అందజేయగలమని కూడ ఈ సమావేశం తీర్మానించింది.

సమావేశాన్ని కేంద్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ భరద్వాజ ప్రారంభిస్తూ కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని పార్లమెంటు.

సమావేశానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు సర్వేశ అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 100 మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు.

రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సంపూర్ణం స్వాగతోపన్యాసం. ఇన్ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్లను గుర్తించాలని కేంద్ర ఆరోగ్య మంత్రికి చేసిన సిఫార్సుకు హర్షం వెలిబుచ్చారు. ఈ విషయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతికూలతను గట్టిగా విమర్శించారు.

కావలెను

పట్టభద్రులు, పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు—స్త్రీలు & పురుషులున్నూ, బాలుర & బాలికల హాస్టల్సుకు అనుభవవంతులైన వార్డనులు కావలెను. కోరబడు కనీస వేతనముతో వెంటనే దరఖాస్తు చేయండి. Bharathi Convent School, Madras—30.

సినిమా కథ

సరికొత్త సంచలనము కలిగిస్తూ అద్భుతమైన 'న్యూ వేవ్' కథ. ఇంతవరకు చిత్రీకరింపబడ లేదు. తెలుగు లేక హిందీలో తీయుటకు లభింపగలదు. తపుక బాక్ ఆఫీస్ చిత్రం కాగలదు. వివరాలకు: బాక్స్ నెం. 814, C/o ఆంధ్రపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

In The Court of The First Munsiff at Bangalore
O. S. No 2148/'71

వాది : ఎన్. అళ్వర్తనారాయణ.
ప్రతివాది : ఎన్. ఆంజనేయ గుప్త, జనరల్ మర్చంట్, B/o డాక్టర్ సుంకు బలరామ్, సౌత్ బజారు. బెంగళూరు, ఆంధ్రప్రదేశ్.

ప్రతివాది స్వయముగా లేక తగ ప్లీడరు ద్వారా కోర్టుకు హాజరగుటకై పై దావా తేదీ 12—4—1973 కి వాయిదా వేయబడి వున్నదని ప్రతివాది ఈ నోటీసుద్వారా గుర్తించవలెను, అట్లు అతను స్వయంగా లేక తగ్గప్లీడరు ద్వారా హాజరుకాక తప్పినచో, పై కేసు అతని పరోక్షంలో అతనికి ప్రతికూలముగా తీర్మానింపబడును. గుండయ్య సెట్టి,
వాది తరఫు అడ్వకేటు, బెంగుళూరు.

వేలం అమ్మకము

ఖమ్మం ఎస్.ఎన్.డి జి. ఓ. సి. తిరుచ్చి, అందు తేదీ 11—4—73 నాడు ఉదయం 9 గంటలకున్నూ మెకానికల్ & జనరల్ స్టోర్సు డిపో, సెకిందరాబాదు సౌత్‌నందు తేదీ 18.4.73 నాడు ఉ. 9 గంటలకున్నూ, జి.ఎస్. డి/పెరంబూరు, దక్షిణ రైల్వేయందు తేదీ25.4.73 నాడు ఉ. 9 గంటలకున్నూ, ఫెరస్ & నాన్ ఫెరస్ స్క్రాపు, తాజా కట్టింగులు, పనికిరాని రోలింగు స్టాకు, బారెల్సు, వగైరాలు చంద్రమౌళి & కంపెనీ, మద్రాసు—600001, వారిచే బహిరంగ వేలములో విక్రయింపబడును. (ఫోన్: 21276.)

తప్పిపోయినది

గుంతకల్లు మరియు గుత్తి రైల్వే స్టేషనుల మధ్య గుంతకలూరు వద్ద తేదీ 1—4—73 నాడు నెం. 9 సెలూనులో ప్రయాణము చేయుచున్నప్పుడు నా స్వంత డైరీ, పైళ్ళు, మరియు లుటర్ నస్తులు గల కోకోరంగు బ్రీఫ్ కేసును పోగొట్టుకున్నాను. దొరని యెవరైనా చూచియున్నయెడల, ఆ విషయమును శ్రీ సుమెర్‌మల్, 81, వారాయణ మొదలి వీధి, మద్రాసు—1 (ఫోన్ నెం: 30592) నకు తెలుపగోరినాను. కనుగొన్నవారికి తగిన బహుమతి యివ్వబడును.
'సుమెర్‌మల్'

మద్రాస్, హైకోర్టు కోర్టులో
Summary Suit No. 264 of 1973
వాదులు : నట్‌వర్‌లాల్ & కంపెనీ.
ప్రతివాది : ప్రసాద్ వస్త్రాలయం.
రు. 824—64 లు మరియు ఖర్చులు రాబట్టుకొనుటకు దాఖలైన పై దావా ప్రతివాది కోర్టుకు హాజరగుటకై తేదీ 19—4—1973 ఉ: 11 గం.కు మద్రాస్ హైకోర్టు జడ్జి యెదుట విచారింపబడును. అట్లు రానిచో డిక్రీ చేయబడును.
వి. వెంకటసుబ్బయ్య,
వాదులతరపు అడ్వకేటు, మద్రాసు.

గుడివాడ మునిసిపాలిటీ

నవరణ నోటీసు

గుడివాడ మునిసిపాలిటీ వారిచే 23—12—72 తేదీన ఆంధ్రపత్రిక దిన పత్రికలో ప్రకటించబడిన మేరకు తక్కువ ఆదాయపు తరగతి గృహములు లమ్మకమునకు లక్షిచేసినులు లేనుకోబడుటకు గడువు తేది. 5—5—73 వరకు పొడిగించడమైనది. వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.
(సం.) వి. నాగేశ్వరరావు, B A LLB.
కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్,
గుడివాడ మునిసిపాలిటీ.
గుడివాడ, తేది. 2—4—73.

తెలంగాణా ప్రాంతంలో దుర్భిక్షం తీవ్రత

సహాయ కార్యక్రమాలకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 : తెలంగాణా ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితి విలయతాండవం చేస్తున్నదని గ్రామాలలో మంచినీటికి కటకటలాడుతున్నారని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేడిక్కడ గవర్నరు సలహాదారులు శ్రీహెచ్. సి. సరీన్‌ను కలుసుకుని వివరించారు.

బావులలో నీటిమట్టాలు తీయడానికి కలెక్టర్లు కేటాయించిన నిధులు స్వార్థ ప్రయోజనపరులు ఎక్కువగా దళారులు స్వాహా చేశారని ఆరోపించారు. బావుల మరమ్మత్తులకు వెంటనే ఖర్చులు మంజూరు చేయాలని, లారీలు, టాంకర్లు ద్వారా మంచినీటి సరఫరా ఏర్పాటుచేయాలని ఆ ప్రతినిధివర్గం కోరింది.

ఆహారధాన్యాల నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో లేవని, నారు తెలియజేశారు. ప్రతి గ్రామానికి చౌక దుకాణాలు ఏర్పాటుచేయాలని, అభ్యర్థించారు. ఆహారధాన్యాలు కొనుగోలు చేసుకోలేని పేదల కోసం గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

జంటనగరాలలో కూడా ప్రజల అవసరాలు తీర్చగలిగినన్ని చౌక దుకాణాలు లేవని, వాటిలో బియ్యమేకాక జొన్నలు కూడా లభించడం లేదని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనకు సహాయ కార్యక్రమాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పశుగ్రాసం ఉచితంగా సరఫరా చేయాలని కోరారు.

వ్యవసాయానికి ఎక్కువగా విద్యుత్తు సరఫరా చేయాలని, విద్యుత్ బిల్లుల వసూలు వాయిదా వేయాలని కోరారు.

తెలంగాణా ప్రాంతమంతటినీ వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

———:o:———

అదిలాబాద్ జిల్లాలో బావుల త్రవ్వకం

హైదరాబాద్, ఏప్రిల్ 8 : శ్రీ కె. వి. ఎస్. గౌడ్, అదిలాబాద్ జిల్లా కలెక్టరు, జిల్లాలో ఈ ఏడాది దుర్భిక్ష నివారణ కార్యక్రమం క్రింద 681 బోర్‌బావుల త్రవ్వకానికి రు. 14 లక్షలు మంజూరు చేశారు. దీనికి తోడు 30 గ్రామాలలో బావులను తోతుచేస్తారు.

ఇంతవరకు 153 బావులు పూర్తిచేశారు. వీనిలో 118 బావులు పనికి వచ్చాయి. 35 పనికిరాలేదు. వీనివల్ల 106 గ్రామాలలోని 56,000 మంది ప్రయోజనం పొందారు. జూన్ ఆఖరుకు బోర్‌బావుల పనిపూర్తి చేయడానికి జిల్లాలో రెండు రిగ్గులు పనిచేస్తున్నవి. ఈ మధ్యనే మరొక రిగ్గును మంచి నీటిబావుల కోసం కేటాయించారు.

కావలెను

అభ్యుదయ కళాశాల, (పలూరు బనవయ్య మెమోరియల్ ధర్మసంస్థ) (.T.O. ఆఫీస్ ఎదుట, విజయవాడ-6. పై జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్‌పదవి నిర్వహించుటకుఅర్హత గల వారినుండి దరఖాస్తులు20-4-73లోగా అప్పగింపబడుచున్నవి 6-5-73ఉ.10గం.కు సొంత ఖర్చులపై ఇంటర్వ్యూకురావలెను. దరఖాస్తు,కాపీని డిఇఒ కృష్ణాజిల్లావారికిపంపవలెను. వి.వి. సుబ్బారావు, సెక్రటరి—కరెస్పాండెంట్.

ప్రకటన

విజయవాడ తాలూకా తోట్లవల్లూరు గ్రామంలోని "శ్రీ సీతారామాంజనేయ"భజన సమాజమునకు 1973—1974 సంవత్సరమునకు (1) అడ్డేపల్లి కృష్ణ మూర్తి (2) తమ్మనసూర్యవెంకటకృష్ణారావు(3)తాడికొండ నర్సారావు (4) అడ్డేపల్లి, సత్యనారాయణ(5) కంభంపాటి మధుసూదనరావుగార్లను కమిటీ సభ్యులుగాను అడ్డేపల్లి కృష్ణమూర్తిగారిని ప్రెసిడెంటుగాను తమ్మన సూర్యవెంకటకృష్ణారావుగారిని సెక్రటరీగానున్నుకొనడమయినది.
అడ్డేపల్లి కృష్ణమూర్తి,
ప్రెసిడెంటు, తేది 4—4—73.

దక్షిణ మధ్య రైల్వే

నోటిఫికేషన్

రైలు ప్రయాణానికి వసతి రిజర్వేషను చేసుకొనుటాంపరిమితి అన్ని తరగతులకు 30రోజులు ముందుగా చేసుకొను సౌకర్యమును మరి మూడురోజులకాలము 15ఏప్రిల్73 నుండి 14జూన్ 73వరకు ప్రయోగాత్మకముగా పొడిగించుటకు నిర్ణయించడమైనది.

కాని నెం. 54హైదరాబాద్— మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో మొదటి తరగతి రిజర్వేషనుకు మాత్రము ఎట్టి కాలపరిమితి లేకుండానే రిజర్వు చేసుకొను సౌకర్యము మళ్లీ ప్రకటించే వరకు కొనసాగించబడును. అనగా ప్రయాణికులు— ఈ రైలులో మొదటి తరగతి ప్రయాణమునకు తమకు యిష్టమైన రోజునకు రిజర్వేషను చేసుకోవచ్చును.

ఈ ప్రయోగమును గురించి ప్రయాణికుల అభిప్రాయములు తెలుసుకొనే ఉద్దేశ్యముతో రిజర్వేషన్ ఆఫీసునందు "సజెషన్ బాక్స్" అను ఒంటే ఏర్పాట్లు కూడా చేయబడుచున్నవి.

ప్రయాణికులు పైన పేర్కొన్న సౌకర్యమును వినియోగించుకొని తమ అభిప్రాయముల తెలిసి ఎక్కిన్ స్టేషనుకు సమర్పించవలసిందిగా కోరబడుచున్నారు.

pub 195/7—73 చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

కరీంనగర్‌లో

వేయి లీటర్ల నాటు సారా స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 8 : కరీంనగర్‌లో కాచు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజు అధికారులు దాడి జరిపి రెండు చోట్ల వేయి లీటర్ల దొంగ సారాను స్వాధీనపరచుకున్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. శ్రీనివాసన్ ఆదేశాల మేరకు దాడులు జరిగాయి. ఎక్సైజు పోలీసు అధికారులు దాడులలో పాల్గొన్నారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కృష్ణకుమార్ అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ నరసింహులు, ఎక్సైజు సూపరింటెండెంట్ శ్రీ వెంకటరెడ్డి, డి ఆర్. ఒ. శ్రీ లలిత మధుకర్, ఇన్‌స్పెక్టర్లు శ్రీ కురేషి, శ్రీ నాగరాజులు దాడిలో పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఈ దాడులు జరగడం ఇదే ప్రథమం. వేయి లీటర్ల నాటు సారాను, తయారీ పరికరాలను బెల్లం పూటను అధికారులు స్వాధీనపరచుకున్నారు.

దర్యాప్తు సాగుతోంది.

రాష్ట్ర శాసనసభ రద్దుకు జై ఆంధ్ర మహాసభ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

కులు ఈ సభకు హాజరయ్యారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సభలో ఈ సమావేశానికి హాజరైన తెలంగాణా ప్రతినిధి వర్గం నేతత్వ సైఖరిని ప్రశంసిస్తూ, శ్రీ గౌతు లచ్చన్న ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ ఎన్. జి. గిరి మాట్లాడుతూ, తెలంగాణా ఆంధ్రకాంగ్రెస్ నాయకులే ప్రస్తుత పరిస్థితికి బాధ్యులని ఆరోపించారు. వారు ఎప్పుడు ప్రజాప్రయోజన సరళులుగానే వ్యవహరిస్తున్నారని అన్నారు.

విస్తృత విషయ నిర్ణయం సంఘం చర్చించిన తీర్మానాన్నింటిని చేరు ప్రతినిధుల సభ ఆమోదించింది

స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ పిలుమోడి, శ్రీ అమర్సి, శ్రీ మధుమేహతా మొదలిగ్రాములు పంపుతూ ఈ సభ విజయవంతం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

జై ఆంధ్ర యూత్ ఫ్రంట్

నేటి ఉదయం జన సంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అధ్యక్షతన శ్రీ మల్లాది కృష్ణయ్య, శ్రీ జాఫర్‌షరీఫ్‌లు ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు జైఆంధ్ర ఫ్రంట్ కార్యక్రమంలో తోడ్పడడానికి జై ఆంధ్ర యూత్‌ఫ్రంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ యూత్‌ఫ్రంట్ మూడు మండలాలుగా విభజిస్తారు. ఒక్కొక్క మండలంలో నాలుగు జిల్లాలు వుంటాయి. దీని ఆధ్వర్యాన శిక్షణ శిబిరాలు జరుగుతాయి.

నేటి ఉదయం జైఆంధ్రఫ్రంట్ ప్రతినిధుల సభలో శ్రీ శతవధీ, శ్రీమతి నాదెళ్ళ సామ్రాజ్యం, సి. సుబ్బారావు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

రాజమండ్రి విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోయే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, ఏప్రిల్ 8 : రాజమండ్రి పట్టణ విద్యార్థులు తమ కళాశాలకు, పాఠశాలలకు హాజరు అయే సూచనలు కనిపించడం లేదు.

విద్యార్థులు తరగతులకు హాజరు కావడానికి ఆందోళన సందర్భంలో విద్యార్థులపై పెట్టిన క్రిమినల్ కేసులు ఉపసంహరించే షరతు నెరవేర్చాలని రాజమండ్రి పట్టణ విద్యార్థి కార్యాచరణ సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు. కార్యాచరణ సంఘం నిన్న జరిపిన సమావేశంలో సుదీర్ఘమైన చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది.

గోదావరి డెల్టాలో మురుగు పారుదల పనులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 : గోదావరి తూర్పు, సెంట్రల్ డెల్టాలలో మురుగు పారుదల పథకాలు అమలు చేయడం కోసమని రెండవ పంట వేయలేదని, కాబట్టి మురుగు పారుదల పథకాలను వెంటనే చేపట్టాలని కోరుతూ శాసనసభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు నిన్న యిక్కడ గవర్నరు సలహాదారుడు శ్రీ వి. కె. రావుకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఈ పథకాలు అమలు చేయడానికి సత్వరమే 5 కోట్లు కేటాయించాలని ఆయన కోరారు.

మురుగునీటిపారుదల పథకాలు అమలు చేయడానికి ఏటా రు. 5 కోట్లు వ్యయం కాగల కార్యక్రమము రూపొందించబడిందని గత ఏడాది డ్రయినేజి సెస్సు ముమ్మరంగా సేకరించడం వల్ల రు. 8 కోట్లు వసూలు అయిందని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది కూడా ఆరు కోట్ల రూపాయలు వసూలు చేయడానికి కార్యక్రమము రూపొందించబడిందని, అయితే ఆంధ్ర ప్రాంతంలో ఆందోళన దృష్ట్యా వసూలు కాలేదని ఆయన చెప్పారు. కార్యక్రమము ప్రకారము డ్రయినేజి సెస్సు వసూలు చేయడంలో ఎట్టి యిబ్బంది ఉండదని అన్నారు.

———:o:———

గుడ్లవల్లేరుకు జాతీయ బహుమతి

యతిరాజారావు హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 : కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు పంచాయతీ దేశంలో ఉత్తమ పంచాయతీగా జాతీయ బహుమతి పొందినందుకు హర్షం వ్యక్తపరుస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. యతిరాజారావు ఒక ప్రకటన చేశారు.

గుడ్లవల్లేరు పంచాయతీ సాధించిన బహుమతి యావత్ రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొంటూ, ఆ గ్రామ సర్పంచ్‌ని, సభ్యులను, గ్రామస్థులను అభినందించారు.

కాజికోడ్, ఏప్రిల్ 8 : కేరళ ప్రజలకు, అంతస్తుల భవనాలలో (ఫ్లాట్స్) నివసించడం ఇష్టం లేనట్టుగా కనిపిస్తున్నదని స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ నపో చెప్పారు.

ఇండో-చైనాలో పరిస్థితి పరిశీలనకు నిక్సన్ దూత

కాలిఫోర్నియా, కాలిఫోర్నియా, ఏప్రిల్8: కంబోడియాలో కొనసాగుతున్న పోరును, దక్షిణ వియత్నాంలో హనోయి సేనల చర్యలను ఎదుర్కొనడం కొరకు సైనిక సిబ్బంది యుద్ధప్రదాధికారిజనరల్ అలెగ్జాండర్ హేగ్‌ను అధ్యక్షుడు బ్రిస్ సంప్రతిస్తున్నారు. వైట్‌హౌస్‌లో నిన్న ప్రకటించింది.

జనరల్ హేగ్ థాయిలాండ్, లావోస్, కంబోడియా, దక్షిణ వియత్నాం సందర్శిస్తారని, సైగాన్ నుంచి తొలగించబడిన అమెరికన్ సైనికాధికారవర్గం స్థానే ప్రస్తుతం తాయ్‌లాండ్‌లో ఉంచబడిన సైనిక బృందం వర్గాన్ని కూడా ఆయన కలుసుకుంటారని అధ్యక్షుని పత్రికా విషయాల కార్యదర్శి శ్రీ రోనాల్డ్ జిగ్లర్ తెలియజేశారు.

అన్నేయాసిలోలో తిరిగి పదవి చేపట్టడం ప్రవేశపెట్టాల్సిన పంచగాని సంక్షోభంగాని లేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంచెప్పారు.

పాక్ ప్రభుత్వంపై కుట్ర: పలువురు సైనికాధికారుల విచారణ

రావల్పిండి, ఏప్రిల్ 8 : పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన కుట్రను గురించి పాకిస్తాన్ సైన్యానికి, వైమానిక దళానికి చెందిన సుమారు 2 వందల మంది లంచగొండులను ప్రశ్నించడం జరుగుతున్నదని సైనిక వర్గాలవారు నిన్న యిక్కడ తెలిపారు.

చాలామందిని అరెస్టు చేయడం జరిగిందని, యితరులు గృహనిర్బంధంలో ఉన్నారని వారు తెలిపారు.

అయితే 20 మంది అధికారులను,ఇద్దరు రిటైరయిన అధికారులను, యిద్దరుపోలీసు అధికారులను అరెస్టు చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి ఉన్నది.

వారిపేర్లు, గతవారం ప్రకటించబడ్డాయి.

భుట్టోపట్ల పీపుల్స్ పార్టీ విశ్వాసం

అధ్యక్షుడు మట్టేను పదవిస్థిరిస్తూ పీపుల్ అవామీ పార్టీ నాయకులు శ్రీ ఖాన్ అబ్దుల్ వలీఖాన్ చేసిన ప్రకటన శ్రీ భుట్టో నాయకత్వం, విధానాలపట్ల, పెక్కు కేంద్రరాష్ట్ర మంత్రులు, జాతీయ శాసనసభలో పీపుల్స్ పార్టీ సభ్యులు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించేట్లు చేసిందని పాకిస్తాన్ రేడియో నేటి ఉదయం తెలియ చేసింది.

పార్టీ వర్గాలేగాక, "యావత్ జాతి" శ్రీ భుట్టో పక్షాన నిలిచిఉన్నదని పంజాబ్‌కు చెందిన శ్రీ మహమ్మద్ రషీద్, డాక్టర్‌ముబషీర్‌హసన్, సింధ్‌కు చెందిన శ్రీ గులాం ముస్తఫాజతోయ్, శ్రీ ఖుర్షీద్‌హసన్‌మీర్(పీరు కేంద్ర మంత్రులు), 35మంది జాతీయశాసన సభ సభ్యులు ప్రకటించారు.

ఆయన పాకిస్తాన్‌ను వినాశనం నుంచి రక్షించడమేగాక, దాని సమైక్యాన్ని సంఘీభావాన్ని పరిరక్షించారని"వారు అన్నారు.

శ్రీ వలీఖాన్ వ్యాఖ్య లేమిటో పాకిస్తాన్ రేడియో వెల్లడించలేదు.

జర్నలిజంలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులో శిక్షణపొందిన 25 మంది విదేశ విద్యార్థులు ఈ నెల 5 న రాష్ట్రపతి శ్రీ గిరిగారిని రాష్ట్రపతిభవన్‌లో కలుసుకున్నదృశ్యం

బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

తెలుసునని, వారికి ఉపదేశం యివ్వటానికి తాను స్వాములవారము కామని, శ్రీ బ్రహ్మానందరెడ్డి చమత్కారంగా సమాధానం ఇచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఈవారం ఉదయం మాజీమంత్రులు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ సూకల రామచంద్రరెడ్డి కలుసుకున్నారు మాజీమంత్రి శ్రీ కె. ప్రభాకర రెడ్డి ఆయనను చూశారు. ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కోదాటి రాజమల్లు శ్రీ బ్రహ్మానందరెడ్డితో కొంతసేపు మాట్లాడారు. శాసన సభ్యులు శ్రీ అయ్యపురెడ్డి, శ్రీ ఆర్. కృష్ణారెడ్డి, శ్రీ దమ్మాలపాటి రామారావు, శ్రీ అలీఖాన్, శ్రీ ఆరేటి కోటయ్య శ్రీ జి. కోటయ్య, శ్రీ ఎ. పున్నారెడ్డి ప్రభృతులు శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నారు

ఒంగోలుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ దిరిశల వెంకటరమణారెడ్డి ఇవాళ శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని మాట్లాడారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. టి రాజు శ్రీ ఎం ఎస్. సంజీవరావు, శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, శ్రీ ఆందోనిరెడ్డి, శ్రీ ఎస్. బోసన్, శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు, ఈ సాయంత్రం ఒక గంటసేపు శ్రీ బ్రహ్మానందరెడ్డితో మాట్లాడారు. రెండు మూడేళ్లకు ఒక గడ్డగోళం సృష్టించే బదులు శాశ్వతంగా రాష్ట్రాన్ని రెండు చేసి మళ్ళీ గోలకు అవకాశం యివ్వరాదని కొందరు పార్లమెంటు సభ్యులు స్పష్టంగా బ్రహ్మానందరెడ్డికి తెలిసినట్టు తెలుస్తోంది.

అరమరికలు లేని సమైక్యత వుండాలని కొందరు చెప్పారు. ప్రజలు కొందరు సమాధానపడ్డ, ఉద్యోగులు ఉభయ ప్రాంతాల వారు చేర్పాటు దృష్టిని సులభంగా మార్చుకునేటట్టు కనిపించదు. శ్రీ ఎ. శ్రీరాములు (శాసనసభ్యులు,) శ్రీ బ్రహ్మానందరెడ్డినితనవాళ కలుసుకుని మాట్లాడారు మాజీమంత్రులు శ్రీ కె విజయభాస్కరరెడ్డి, శ్రీ రొండాదానరెడ్డి, శ్రీ రామచంద్రరావుదొరగ్యాగి, శ్రీ నర్సారెడ్డి, శ్రీ కె. భీమారావు శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఇవాళ కలుసుకున్నారు.

అరమరికలు లేని సమైక్యతనేటువంటి భావం తెలంగాణాలో ప్రత్యేక ఏర్పాటనేటువంటి బీజాలు మొదటి నుంచి నాటి, వాటికి నీళ్ళుపోసి పెంచి పెద్దచేసి, మహా వటవృక్షాలుగా ఎదిగినప్పుడు, ప్రజలకు నచ్చచెప్పడానికి అంత సులభం కాదని నాయకులు గుర్తిస్తున్నారు. దీనికి చాలా వోపిక, నిదానం అవసరమని కూడా అభిప్రాయ పడుతున్నారు. ప్రత్యేక భావాన్ని పెంచటం సులభమేకాని దానిని నిర్మూలించటం అంత తేలిక కాదని వారు గమనించారు. ముందు ఆంధ్రప్రాంతం వారు ప్రత్యేక రాష్ట్రాన్ని వదులుకుంటే మిగతా విషయం ఆలోచించ వచ్చునని,తెలంగాణాలోని పూర్వపు పేర్పాటు, ప్రస్తుత సమైక్య నాయకులు అంటున్నారు. అరమరికలులేని రాష్ట్రమనే మాట తెలంగాణాప్రజా ప్రతినిధులంతా హృదయ పూర్వకంగా చెప్పినపుడు పేర్పాటు వాదాన్ని బదులుకుంటామా లేదా అన్న సంగతి ఆంధ్రప్రాంతం వారు ఆలోచించగలరన్న సంగతి ఆంధ్ర పేర్పాటు నాయకులు అంటున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు ఉదయం ఇక్కడ నుంచి ఢిల్లీ వెడుతున్నారు.

శ్రీకాకుళం జిల్లా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి

ప్రభుత్వంచే రు 50 లక్షలు మంజూరు

శ్రీకాకుళం ఏప్రిల్ 8 : శ్రీకాకుళం గిరిజనాభివృద్ధి సంస్థకు 1.50 కోట్ల రూపాయలు కేటాయించడంతో నేడు, శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో రహదార్ల నిర్మాణానికి మరి 50 లక్షల రూపాయలు కేంద్రప్రభుత్వం కేటాయించిందని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ పి. ఎస్. రావు ఇటీవల ఇక్కడ విలేకరులు సమావేశంలో చెప్పారు.

ఈ నిధులతో ఉద్యంపురం— సీతంపేట, కురుపాంతోడి, సంతోషపురం— ఎడగొత్తిలిక మూడు రోడ్ల నిర్మాణాన్ని ఎన్నిక చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజనాభివృద్ధి ఏజన్సీ తన రోడ్ల నిర్మాణ కార్యక్రమం కింగ ఇంతవరకు 812 లక్షల రూపాయల ఖర్చుతో ఎనిమిది రోడ్ల నిర్మాణాన్ని మంజూరు చేసింది. దీనిలో మూడు దాదాపు పూర్తి అయ్యాయి.

గిరిజనాభివృద్ధి ఏజన్సీ, కొండ ప్రాంతపు రైతులకు నీటి పారుదల సౌకర్యాల కల్పనకు కూడా చర్యలు తీసుకున్నది. ఇందుకుగాను 60 లక్షల రూపాయల ఖర్చు కాగల ఒక పథకం రూపొందించింది. దీనికింద కొన్ని "లిఫ్ట్ ఇరిగేషన్" పథకాలు కూడా చేర్చబడ్డాయి. మరిపల్లి, గెట్టివాడలకు రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పూర్తి అయ్యాయి. బోద్దంకెర్రా, దోరజిల్లాలలో మరి రెండు పథకాలు నెల రోజుల్లో పూర్తి అవుతాయి. ఖరీఫ్ పంటకు నీరు అందుతుంది. ఈ నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు 450 ఎకరాలకు నీటిని సమకూర్చుతాయి ఈ నాలుగు గ్రామాల్లో మొదటి సారిగా మాగాణి పంట పండుతున్నారు వచ్చే వ్యవసాయక కాలంలోగా కనీసం రెండు ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించబడగలదని గిరిజనాభివృద్ధి సంస్థ ఆశిస్తున్నది.

వచ్చే ఖరీఫ్ పంట కాలంలో గిరిజన ప్రాంతాల్లో 6 వేల ఎకరాల్లో ఎక్కువ దిగుబడినిచ్చే రకాల పంటలు వేయగలరని ఆశించబడుతున్నది. విత్తనాలు, ఎరువులు 50 శాతం సబ్సిడీగాను 50 శాతం బుణరూపంలోనూ ఇస్తారు. గిరిజన సహకార సంస్థ ద్వారా ఈ బుణాలు ఇస్తారు.(స్వ వి.)

ఏప్రిల్ 10న రిజర్వు బ్యాంకు ఉద్యోగులసమ్మె

బొంబాయి, ఏప్రిల్ 8 : ఏప్రిల్ 10వ తేదీన సమ్మె జరుపవలసిందని అఖిల భారత రిజర్వుబ్యాంకు ఉద్యోగుల సంఘం తన సభ్యులకు పిలుపు ఇచ్చింది.

బ్యాంకులో మేనేజిమెంటు అనుసరిస్తున్న విధానాలు నిరసనగా ఈ సమ్మె జరుగనున్నదని, ఆ విధానాల ఫలితంగా బ్యాంకులో ఉద్యోగవకాశాలు తగ్గనవి 14500 మందికి పైగా గుమాస్తాలకు, ఇతర మూడవ తరగతి ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సంఘం తెల్పింది.

దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధంకావాలి

శ్రీ రంగా ఉద్బోధ

నిడుబ్రోలు, ఏప్రిల్ 8 : ప్రతివారిని ఆహ్వానించి, ప్రత్యేక ఆంధ్ర లక్ష్యానికి తోడ్పడే విధంగా స్థూలమైన బహిరంగ వేదికను ఏర్పాటుచేయాలిగాని, ఫ్రంట్ లేక పార్టీ కాదని శ్రీ ఎన్ జి. రంగా నిన్న ఎక్కడ అన్నారు.

ఢిల్లీ బయలుదేరి వెళ్లడానికి ముందు శ్రీ రంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గత అయిదు మాసాల అనుభవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రాష్ట్ర వాదులు ప్రజలందరి సహకారాన్ని వినియోగించుకుని అహింసాయుతమయిన, ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించాలని, వారు దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.

———:o:———

పాల్వంచలో కొత్త కర్మాగారం

ఖమ్మం,ఏప్రిల్ 8 : కొత్తగూడెం సమీపంలోపాల్వంచవద్ద ఫెర్రోసిలికాన్ కర్మాగారం 2 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పరుస్తున్నారు. నవభారత్ ఫెర్రోఎల్లాయిస్ లిమిటెడ్ హైదరాబాద్‌వారు ఈ కర్మాగారాన్ని నెలకొల్పుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 75 ఎకరాల భూమి కేటాయించింది. ఫ్యాక్టరీ భవనాల నిర్మాణానికి కంపెనీ చర్య తీసుకుంటున్నది. రష్యా నుంచి యంత్రపరికరాలు విశాఖపట్నంరేవుకు చేరాయని పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. వీరాస్వామి తెలియజేశారు.

కనిగిరి ఆయకట్టు పొలాల్లో పంటలకు ప్రమాద స్థితి

కె. సి. కాల్వనుండి పెన్నానదికి 15 రోజులపాటు నీరు వదలాలని మేనకూరు గోపాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు, ఏప్రిల్ 8 : విద్యుచ్ఛక్తి కోతవల్ల, పంటనీటికొరతవల్ల కనిగిరి రిజర్వాయరు క్రింద గల ఆయకట్టులో రెండవ పంటకు తీవ్రమైన ప్రమాదస్థితి ఏర్పడిందనీ, ఆ రైతులలో నిస్పృహ తాండవిస్తున్నదనీ నెల్లూరు జిల్లా పరిషత్ అధ్

ధనమా ? దైవమా ? లో

ప్రేమలు-పెళ్ళిళ్లు లోకం తీరు

ఎస్వీ ఆర్ చిత్ర సమీక్ష: విక్టోరియా నెం 203

ఆనంతలక్ష్మి ఆర్ట్‌పిక్చర్స్ తరఫున నిర్మించిన చిత్రమిది. ఈ కథను మానిపిస్తున్నారు వ్రాశారు. సంభాషణలను ఆచార్య ఆత్రేయ రాస్తున్నారు. ఈ చిత్రానికి ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీత సారథి.

ఏప్రిల్ 7న ఆచార్య ఆత్రేయ వ్రాసిన, నటించిన, నిజమైన కార్డిన్ దియేటర్లో రికార్డింగ్ జరుగుతుంది. ఈ చిత్రానికి విక్టర్ మధుసూదన రావు దర్శకుడు.

ప్రధాన పాత్రలను అక్కినేని, శారద జయలలిత, ఎస్వీరంగారావు ధరిస్తారు. షూటింగు జరిగే స్థలం హైదరాబాద్ తిరిగి స్టుడియో. మేలో ప్రారంభం. సురేష్ రామానాయుడుగారి వర్యత్వేక్షణలో

ఆత్మీయులు ఎస్వీ ఆర్ గారు, ప్రస్తుత పిల్లిగడ్డలు యింతవరకు నిస్సారంగా పాత్రలలో మనకి కనబడలేదు కదా, యీ సినిమాలో అలా దాలా మంచివాళ్ళుగా యిద్దరు దగుల్బాజీల లాగ మనకి ఈ సినిమాలోను కనబడతారు. ఈ సినిమా మొత్తంమీద పిల్లిగడ్డలనే 'పాట్సు'— కథువుల్ని నడిపిస్తారు. కవ్విస్తారు. ఓ ఆట ఆడి చూపిస్తారు. విక్టోరియా 203 బస్ నుంచి నుంచి జగ్గి పేరు మరియు నెంబర్. హేనల్ మ్యూజియం నుంచి దొంగతనం చేసిన విలువైన 'నగలు' కోసం జరిగే పోటీలో పెద్ద రకరకాల అంతర్జాతీయ కథలో బాగా అతికాయి. కళ్యాణి ఆనందజీల పాట, కిశోర్, మహేంద్రకపూర్‌లు పాడుతూంటే దానికి ప్రాస్, ఆశోక్‌లు రాజా "రాజా" లాగ ఆడిన ఆట ప్రేక్షకులకు ఆనందం యిస్తుంది. తారురోడ్డు మీద గుర్రపు బగ్గీలో (విజయవాడ రోడ్లు లాంటివి కాదు.) ప్రయాణం చేస్తున్నంత సరదాగా వుంటుంది ఎన్నవారుమంతా.పాత్రలు, ఖానీలు, దగాలు, దొంగతనాలు అవి వున్నా అవేం మనల్ని నొప్పించవు. "గుర్రపు బగ్గీ" వాలా పాత్ర పేరంపై జైలుకు పోతే, బగ్గీ వాలా కూతురు పైరాను గొప్ప అమాయకంగా పాంతుడి వద్దకు బ్రమ్మకైనా రిమ్మ తెగులు పుట్టే దేవతా పవిత్రాలు' ధరించి, సిగ్నిఫికేటింగ్ ప్రారంభిస్తుంది. ప్రేక్షకులకు పైదాను అభిమానుకు యిది "మచ్చు" "అవ్వట్లు పనికి విశ్వల్ యిందులో హీరోగా అనగా హీరోయిన్ ప్రేయుడు వాస్తవానికి హీరోయినా విలన్ అయినా యీ సినిమాకి "లాస్ట్ అండ్ ఫౌండ్"లాగా కూడా ఒక్కోసారి మనల్ని నవ్వించే "ప్రేమాలోక్"లే. అంత కలిపేసారు నటించారు. ఆరీ పంగతి. దర్శక నిర్మాత శ్రీజి. విజయవాడ పూర్వకీలో విజయదర్శిలింది చిత్రం.

—శ్రీనివాస్

ఈ నెల 9 నుంచి

ఆంధ్ర పాలిటెక్నిక్ విద్యార్థులు తిరిగి కళాశాలలకు హాజరు

విజయవాడ, ఏప్రిల్ 8 : ఈ నెల 9వ తేదీ నుంచి ఆంధ్ర పాలిటెక్నిక్ విద్యార్థుల తరపున ప్రతినిధులుగా టి. కిశోర్ (విజయవాడ), ఎస్. భగీరథరావు (విశాఖపట్నం), హైదరాబాదు పెళ్ళి గవర్నరు సంబోధాలు హెడ్. సి. నరేష్‌ను, సెక్రటరీలోర్డు ఢిల్లీ క్టబును కలుసుకొని విద్యార్థులపై అక్రమంగా పెట్టిన క్రిమినల్ కేసులను, పరీక్షా నమయిమిగురించి. స్కాలర్‌షిప్‌ల మొదలగు విషయములు విపులముగా చర్చించినవిషయ. నున కోర్కెలను వారు అంగీకరించారు కాబట్టి ఆంధ్రలోని అన్ని పాలిటెక్నిక్, కె. టి. ఎస్. విద్యార్థులందరు ఈ నెల 9 వ తేదీనుండి వారి వారి కళాశాలకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము" అని పాలిటెక్నిక్ విద్యార్థి కార్యాచరణసమితి తరపున శ్రీ టి. కిశోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవాడ పాలిటెక్నిక్ విద్యార్థులందరు కాలేజీకి 9వ తారీఖు ఉదయం 7—30 గంటలకల్లా హాజరు కావలసినదిగా కూడా ఆయన కోరారు.

—:o:—

చీరాలలో

విద్యార్థి నాయకుని అరెస్టుపై నిరసన

చీరాల, ఏప్రిల్ 8 : ప్రకాశం జిల్లా విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. రాజశేఖరబాబు అరెస్టుకు చీరాల తాలూకా కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర్లు కార్యదర్శి శ్రీ ఎస్. రాజగోపాలరావులు నిరసన తెలియ జేశారు. డిటెన్యూలందరిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

శ్రీ రంగాచే తామ్రపత్రం తిరస్కృతి

నిడుదవోలు, ఏప్రిల్ 8 : ప్రజలు కోరుతున్న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై ఇంతవరకు ప్రభుత్వం నమ్మలేదనందున తమకు రెవిన్యూ డివిజన్ అధికారి యిస్తా జూపిన తామ్రపత్రం స్వీకరించడానికి శ్రీ ఎన్. జి. రంగా తిరస్కరించారు. పోలీసు కాల్పు లప్పుడైనా వ్యాయి విచారణ జరుగనందుకు నిరసన తెలియజేశారు. ప్రత్యేకాంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత తామ్రపత్రం స్వీకరిస్తామన్నారు.

రాష్ట్రంలో 315 వేల సంతాన నిరోధ శస్త్ర చికిత్సలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 8 : ఆంధ్ర ప్రదేశ్‌లో 1972—73లో 3,15,000 సంతాన నిరోధ శస్త్రచికిత్సలు జరిగాయి. 71—72లో మన రాష్ట్రంలో275000 శస్త్ర చికిత్సలు జరిగాయి.

కర్నూలు మునిసిపాలిటీకి పూర్తి టీచింగ్ గ్రాంటు యివ్వాలి

కర్నూలు, ఏప్రిల్ 8 : కర్నూలు పురపాలక సంఘానికి పూర్తి గ్రాంటులు యివ్వాలని మునిసిపల్ ఉపాధ్యాయుల సంఘం కన్వీనర్ శ్రీ డి. వి. రమణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలా యివ్వడంవల్ల ఉపాధ్యాయుల జీతాలు చెల్లించడానికి వీలుకలుగుతుంది.

విజయవాడలో మహిళామండలిలో జరిగిన స్వాతంత్ర్య పెరేడులో పాల్గొన్న యువతులు

సంస్థా కాంగ్రెస్ మహాసభలు ప్రారంభం

ప్రతిపక్షాలపై పాలకవర్గం ఆరోపణలు: సాదిక్ ఆలీ ఖండన

మహానగర్, ఏప్రిల్ 8 : సంస్థా కాంగ్రెసు మూడు రోజుల మహాసభలు నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమయాయి. పార్టీ అధ్యక్షుడు శ్రీ సాదిక్ ఆలీ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ సాదిక్ ఆలీ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ స్వాతంత్ర్య పోరాటం సందర్భంలో తాము ప్రదర్శించిన సామాన కృత నిశ్చయం నుంచి పార్టీ కార్యకర్తలు తిరిగి పార్టీలు నెర్పుకొనవలసిందిగా ఉద్బోధించారు. మనం ఎదుర్కొంటున్న అర్థ్యాలు బహుత్తరమైనవన్నమనం అధికారంలో లేమని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలైనా దేశంలో దారిద్ర్యం విస్తృతంగా వ్యాపించి వున్నదని, ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం సంభవించిందని శ్రీ ఆలీ అన్నారు.

న్యాయమైన సాంఘిక వ్యవస్థ సాధనకు జరిగే పోరాటం ఎంతకాలంపాటు సాగేది ఎవరూ చెప్పలేరని, అయితే గయ సమావేశం మన ముందున్న అర్థ్యాలను ఎదుర్కొనడానికి నూతనశక్తిని కల్పించగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలపట్ల అధికారపక్షం అనుసరించిన వైఖరికి అంతా విచారిస్తున్నారని శ్రీ సాదిక్ ఆలీ ప్రతినిధులతో అన్నారు.

ప్రతిపక్షాలు అధికారపార్టీని ఏమి విమర్శించినా, వారిని జాతీయ వ్యతిరేక పార్టీలుగా అభివర్ణిస్తున్నారని, దేశప్రగతికి అవరోధం కలిగించి, విదేశాలలో భారత ప్రతిష్ఠకు దెబ్బ కలిగిస్తున్నారని ఆరోపిస్తున్నారని ఆయన అన్నారు.

తాము జాతీయ వ్యతిరేకంమన్న ఆరోపణను శ్రీ సాదిక్‌ఆలీ ఖండిస్తూ , దేశంలో ఏ ప్రాంతంలోను అశాంతిని సంస్థా కాంగ్రెస్ ప్రోత్సహించలేదన్నారు. అధికారపక్షం తప్పుగా వ్యవహరించినప్పుడు మాత్రమే దానిని వ్యతిరేకించడం జరిగిందన్నారు.

అధికారంలో వున్నవారు తప్పులు చేయడం సహజమని, అందుచేత అధికారపార్టీని విమర్శించడం ప్రతిపక్షాల బాధ్యత అనిఆయన అన్నారు.ప్రతిపక్షాలు జాతీయవ్యతిరేకమన్నఅధికార పార్టీ ప్రచారానికి ప్రజలు మోసపోకుండా ఈ విషయం ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు.

అధికార పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ అధికారం అంతా ఒకేవ్యక్తి చేతులలో కేంద్రీకృతమై వున్నదని, ఇది ఆరోగ్యకరమైన పద్ధతికాదని, ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసంకల వారంతా దానిని ప్రతిఘటించాలని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి 1500 నుంచి ప్రతినిధులు సమావేశానికి హాజరవుతున్నారు. మద్రాసు, మరికొన్ని ఇతర రాష్ట్రాలనుంచి కూడా ఇంత ప్రతినిధులు వస్తున్నారని, సాయంకాలానికి వారి సంఖ్య 2 నుంచి 3 వేలకు చేరగలదని ప్రచార సంఘాధ్యక్షుడు శ్రీ రామచిలాన్ శర్మ చెప్పారు.

జంటనగరాల్లో నిషేధాజ్ఞలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 : ఈ నెల 9వ తేదీ ఉదయం 6 నుంచి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు జంటనగరాల్లో విద్యాసాలు, సభలు, శిబిరాలు, పూరేగింపుల నిర్వహణను, అయిదుగురు కంటే ఎక్కువ మంది గుమికూడడాన్ని నిషేధిస్తూ హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాల పోలీస్ కమిషనర్ ఒక ప్రకటన చేశారు.

పోలీసు డిప్యూటీ కమిషనర్ అనుమతితో జరిపే సభలు, పూరేగింపులకు ఈ ఉత్తర్వు వర్తించదు.

—:o:—

ఇఫ్తికర్ హుస్సేన్

జమ్ము, ఏప్రిల్ 8 : కాంగ్రెసు పార్టీలో చేరాలని తాను నిర్ణయించుకున్నట్టు షేక్ అబ్దుల్లా సహచరుడు మహమ్మద్ ఇఫ్తికర్ హుస్సేన్ నిన్న ప్రకటించారు.

శ్రీ ఇఫ్తికర్ హుస్సేన్‌కు షియా తెగ వారిలో చాలా మంది అనుయాయులు ఉన్నారు. ఆయన రాష్ట్ర శాసన సభ్యుడు కూడాను.

రెండు రోజుల పాటు జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు సంఘ సమావేశం ఇందిరాగాంధీ ఆయన నిన్న ఈ ప్రకటన చేశారు.

కార్యాలయం ద్వారా ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్రాల్లో నిరంకుశ పాలన(ప్రజాస్వామ్యంగానీ, న్యాయంగానీలేక తాము చాలాకాలంగా బాధపడుతున్నట్లు తెల్పారు.

"ఇక్కడ బంధు ప్రీతి, అవినీతి, అక్రమ నియామకాలు, పనులు 100 మంత్రులు పాలిస్తున్నారు. సిక్కిం ప్రజలకు మేము ఇక ఏంతమాత్రం ఈ పద్ధతిని సహించలేము. శాంతియుతంగా మేము జరుపుతున్న ప్రదర్శనలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు. పంచవర్షాల జన్మాన్ని కైదులో పెడుతున్నారు. లాటీ చార్జీలపట్ల, పిల్లలపై రసాయన తుపాకి బాంబులపట్ల దుష్ప్రచారాన్ని జరుగుతున్నట్టు తెలిసింది. చోగ్యాల్ కుటుంబీకులు మాదాయపరమైన కాల్పులు జరిపారు. ప్రజల పోరాటంలో వ్యవహరించవలసిన తీరు ఇదేనా ? చోగ్యాల్ లోనూ, ఆయన దుష్ట పరిపాలనలోనూ మాకు విశ్వాసంలేదు. సిక్కిం ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కైవసం చేసుకునేవరకు మేము విశ్రమించము." అనిఆయన స్పష్టం చేశారు.

రైలు వ్యాగనుల మరమ్మతు కర్మాగారం

బిట్రగుంటలో నెలకొల్పాలని అభ్యర్థన

నెల్లూరు, ఏప్రిల్ : 8వ్యాగనుల బాగుచేత పనుల్ని బిట్రగుంటలో ఏర్పాటుచేస్తే ఎనిమిదివ్వల కోట్ల రూపాయలు పొదుపు అగగలదని, మొత్తం ఫ్యాక్టరీ పదివ్వలకోట్ల రూపాయలతో నెలకి ల్పవచ్చునని ఆంధ్ర, తమిళనాడు, మైసూరు రాష్ట్రాల రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య బిట్రగుంటలో జరిగిన సభలో పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి బిట్రగుంటలో 500 ఎకరాల స్థలం కలదని వెయి క్వార్టర్లుఉన్నాయని, కోటి రూపాయల విలువగల రైల్వే యార్డులుకలదని నాలుగువ్వల లక్షల గ్యాలన్ల నీరు ఉన్నదని అన్నారు. బిట్రగుంట బ్రాడ్ గేజ్ వ్యాగనుల మరమ్మతుకు తగిన నెలవు అని అన్నారు.

శ్రీ సి. వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఫ్యాక్టరీని బిట్రగుంటలో నెలకొల్పడానికి అంగీకరించడం జరిగిందన్నారు.

ఈ ఫ్యాక్టరీని రామగుండంవద్ద నెలకొల్పితే ప్రతి అవసరాన్నిసమకూర్చుకోవలసి ఉంటుందన్నారు. నిర్మాణం వ్యయం 20 కోట్లు మించుతుందని, అక్కడ ఏమీ లభించదని అన్నారు. బిట్రగుంటలో రామగుండంకంటే జీవన వ్యయం తక్కువ. వేతన నిర్ణాయక సంఘం నివేదికను శ్రీ చైతన్య విమర్శించారు.

కాంగ్రెసు సాధికార పోరంకు చెందిన శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి ప్రసంగించారు.

దక్షిణ మధ్య రైల్వేలో బిట్రగుంట పెద్ద స్టేషను అనిఇది పారిశ్రామికంగా మనుకబడిన ప్రాంతమని శ్రీ రెడ్డి అన్నారు. ఇక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సముచితంగా ఉంటుందన్నారు.

కావలి జవహర్ భారతి రిట్రాట్ డాక్టరు పి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

క్రియుతులు కె. మాధవరావు, ఎన్. వి. రమణయ్య, మాణిక్యరావు, వి. వి.నరసింహారావు, వై. సుందరమూర్తి, కె. ఎన్. ఎస్. మూర్తి, పి. హెచ్. శ్రీ హరి ప్రభృతులు ప్రసంగించారు.

స్థానిక సమస్యల గురించి శ్రీప్రసుంట రామమూర్తి ప్రసంగించారు.

శ్రీ ఎన్. అర్జున్యయ్య ఎందరు సమర్పణ చేశారు.

విజయవాడ— విజయవాడ రైలుమార్గం విద్యుదీకరణవల్ల బిట్రగుంటలో పెద్ద రైల్వే పరిశ్రమను నెలకొల్పకపోతే అప్పుడగల లోటు పెద్దగా పోరు పొకర్యాలు వ్యర్థం కాగలవని తీర్మానించారు.

బిట్రగుంటలో వ్యాగను మరమ్మతు కర్మాగారం నెలకొల్పడం పట్ల పరిశీలక సంఘం సముముఖత వ్యక్తపరచింది. అనేక విషయాలను పరిగణనలోకి తీసుకుని నెలకొల్పిన పైఅభిప్రాయాన్ని మార్చి రామగుండం లేక మధులాలీ వద్ద గ్యోక్టరీ నిర్మాణంకోసం చేస్తున్నారు.

ప్రయత్నం పట్ల సమావేశం వారు విచారం వ్యక్తపరచారు. మధులాలీవద్ద భప్పటికే పరిశ్రమలు ఎక్కువవున్నాయన్నారు. నాలుగు వేలమంది వర్కుసెంటు పనివారు పనిచేసే ఈ కర్మాగారంబిట్రగుంటలో నెలకొల్పితే న్యాయం జరుగగలదని సమావేశంవారు తీర్మానించారు.

బిట్రగుంటలో ఈ కర్మాగారాన్ని నెలకొల్పవలసిందిగా రైల్వే పాలనాధికారం వారిని కోరుతున్నారు.

శాసనసభ్యులు రాజీనామా చేయాలి

గుంటూరు, ఏప్రిల్ 8 : ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న శాసనసభ్యులు తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా చేస్తే నెల్లు, రాష్ట్ర విభజన సమస్యపై ఎట్టి పరిష్కారం కుదురుతుందని కాంగ్రెసు పార్టీ సభ్యుడు శ్రీ పోలాకి కొత్త పార్టీని నెలకొల్పినప్పటికీ, శాసనసభ్యులు రాజీనామా చేయకపోతే మాత్రం రాష్ట్ర విభజన జరగడం అనేది గడ్డు సమస్యగా పరిణమించగలదని శివసేన అధ్యక్షుడు శ్రీ టి. ప్రకాశరావు ఆంధ్ర శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.

2 వేల ఏండ్లనాటి బౌద్ధ శిల్పాలు, ప్రాచీన నాణేలు

మార్కాపురం తాలూకాలో బయల్పడిన వైనం

(స్వకీయ విలేఖరి)

మార్కాపురం, ఏప్రిల్ 8 : వెలంపల్లి సమీపంలోని శింగరికొండలో జరిపిన త్రవ్వకాలలో 2 వేల ఏండ్లనాటి బౌద్ధ శిల్పాలు, ప్రాచీన నాణాలు బయటపడ్డాయి.

అక్కడ కనిపించిన బౌద్ధ స్తూపము సాంచీ, సారనాథ్, అమరావతి, బుద్ధ క్షేత్రాలలోని బౌద్ధ స్తూపాలను పోలి ఉన్నది.

జాతక కథలు చెక్కబడిన శిలాపలకాలు 10కి పైగా శింగరికొండ త్రవ్వకాల్లో బయటపడ్డాయి. ఈ శిలా ఫలకాల పై భాగములు చుట్టు చుట్టుదుని పడగతో లేచివున్న నాగరాజులు, వాటిపైన గుర్రపు స్వారీ చేస్తున్న వ్యక్తి, ఆపైన అశోకచక్రము చెక్కబడి ఉన్నవి. కొన్నిటిపైన బోధి వృక్షము చెక్కబడినది.

ఈ త్రవ్వకాలలో సీసము, రాగి కలిపి చేసిన నాణాలు కూడా దొరికాయి. ఇవి పూర్వపు రూపాయి, పావలా, దమ్మిడి పైజాలలో ఉన్నాయి. వీటిపై వృషభము గుర్తులున్నాయి.

బౌద్ధ స్తూపము చుట్టూ ఇటుకలతో కట్టబడిన గోడ కనుపించింది. ఒక్కొక్క ఇటుక పొడవు 22 అంగుళాలు, వెడల్పు 11 అంగుళాలు, మందము నాలుగున్నర అంగుళాలు.

ఈ కట్టడము 2 వేల ఏండ్లకు పూర్వం నిర్మించబడినట్టిదని పురావస్తు శాఖాధికారులు అనుకుంటున్నారు.

క్రీస్తుపూర్వము సందర్శిత జాతకర్తి కాలములో బ్రాహ్మీలిపిలో వ్రాసిన శాసనం కూడా ఒకటి బయల్పడింది.

శింగరికొండకు అరవైమైల దూరంలో చందవరం (గ్రామములో విష్ణుకుండిన రాజవంశపు తరువాతి కాలంలో నిర్మించిన దేవాలయం ఒకటి ఉన్నదని ఆ గ్రామ పెద్ద శ్రీ కృష్ణ పరుల మల్లికార్జున వరప్రసాద్ తెల్పారు.

శింగరికొండ త్రవ్వకాలలో 'చైత్యాలు' అనే వ్యక్తిగత ప్రార్థనా మందిరాలు,సామూహిక ప్రార్థనా మందిరాలు, విహార మందిరాలు కూడా బయల్పడ్డాయి. ఇవన్నీ 50 ఎకరాల ప్రాంతంలో నిర్మించబడినవి. 20 ఎకరాల ప్రాంతంలో శ్మశానవాటిక అన్నట్లున్నది. పరలోక స్తూపము, బుద్ధుని అవశేషాలు కూడా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ త్రవ్వకాలలో రోజూ 250 మంది పని చేస్తున్నారు. వాళ్లకు మామూలుగా రు. 40వేలు ఖర్చుచేశారు. త్రవ్వకంచేసినట్టు పూర్తి చేసేందుకు మరో లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ త్రవ్వకాలు అలుబేండ్ల క్షేత్రం ప్రారంభించబడినవి.

—:o:—

ఏప్రిల్ 21, 22 లలో

రాజమండ్రిలో ఉద్యమకారుల సమావేశం

రాజమండ్రి, ఏప్రిల్ 8: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమ సందర్భంగా అరెస్టులు విడుదలయిన డిటెన్యూల, రాజకీయ కైదీల సమావేశం రాజమండ్రిలో ఈ నెల 21, 22 తేదీలలో జరుగుతుందని ఆంధ్ర యంగ్‌టర్క్స్ సాంఘిక, సాంస్కృతిక సంఘం కన్వీనరు శ్రీ టి. ఎస్. ఆర్. పరిమిళరావు పేర్కొన్నారు. ఆ సమావేశంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంను తిరిగి ఉధృతం కావించడానికి శాంతియుత పద్ధతులపై కార్యక్రమాలు రూపొందిస్తారు. కాపున ప్రత్యేక ఆంధ్రకు కోరుతూ ఆందోళన సందర్భంగా అరెస్టు అయి విడుదలయిన వారందరు హాజరు కావాలని సిందిగా కోరుతున్నారు. (వ్వ. ప)

భద్రాచల క్షేత్రం

శ్రీ రామనవమి - శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవాలు

తేది 9-4-1973 నుండి తేది 17-4-1973 వరకు

వైభవముగా జరుగును

తేది 11-4-1973 బుధవారం పగలు

గం. 10-30 నుండి గం. 12-15 వరకు

శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణము

హైదరాబాదు ఆలిండియా రేడియో వారి సౌజన్యముచ కళ్యాణ మంత్రములతో ప్రత్యక్ష వ్యాఖ్యానము రిలే (Relay) గావించబడును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

ఇట్లు

(సం.) అల్లూరి మూర్తిరాజు, చైర్మన్, ట్రస్టు బోర్డు

(సం.) వి. నాగిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ & ఎక్జిక్యూటివ్ ఆఫీసర్

గమనిక:— రు. 616 లు టిక్కెట్టుపై కళ్యాణం చేయించు దాతలకు ఉచిత నివాస వసతులు, దర్శనాది సౌకర్యములు కలుగజేయబడును.

ప్రారంభించండి! త్రివిధోపయుక్తమైన నికో సబ్బుతో మీ చర్మ సంరక్షణ

నికో సబ్బు వక్కటే మిగతా సబ్బుల కంటే ఎక్కువగా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది

సబ్బుల లాభాలు పరీక్షించండి

	నికో సబ్బు	మామూలు సబ్బు
1. క్రిమి సంహారిణి చర్య	అత్యధిక శక్తివంతమైన క్రిమి సంహారక చర్యగలది.	క్రిమి సంహారక శక్తి శూన్యం.
2. దుర్గంధ నిర్మూలన చర్య	చర్మమును సంపూర్తిగాను, నాజూకు గాను శుభ్ర పరుస్తుంది.	దుర్గంధ నిర్మూలన చర్య చాల తక్కువ
3. శుభ్ర పరచే చర్య	చర్మ దుర్గంధాన్ని నిర్మూలించి లోటంతా తాజాగా ఉంచుతుంది.	చర్మాన్ని పై పైన మాత్రమే శుభ్ర పరుస్తుంది.

గుర్తుంచుకోండి—

నికో సబ్బు వీటి బారి నుండి రక్షిస్తుంది :

- చిన్న చిన్న చర్మపు అంటు వ్యాధులు
- చుండ్రు
- మొటిమలు
- చెమట పొక్కులు

TRIPLE ACTION NEKO® The Original Antiseptic Soap

PARKE DAVIS

® Regd. Trade Mark. Regd. Users — Parke Davis (India) Ltd., Bombay-72 AS.

JAISONS-315-TEL

ఇప్పుడే నికో సబ్బు వాడటం అలవాటు చేసుకోండి.

సినిమా

శంకరరావు నిర్మిస్తున్న చిత్రం యిది. అన్నపూర్ణా విడుదల.

రోజుకోక అఫర్ :

"నటసార్వభౌమ" నిర్వహించడంలేదన్న వార్తను వేసి వ్రాశాను. ఆరోజలనాయుతు వాగ్దేవ్రావుగారితో పనిచేసా తితువాలిఅంటూ రోజుకొక నిర్మాత వస్తున్నారాయనవద్దకు మంచికథలున్న నిర్మాతకు ఆయనవతలాపా తెల్పు అనిపిస్తుంది.

ఆంధ్రుల అభిమానాన్ని 30 ఏండ్లుగా అందుకుంటున్న కథానాయకుడు తీసరయ్యా అంటే.....అక్కడేవో కనిపిస్తారు

—ఏరాజీ.

దేశంలో మరో అయిదు ఎరువుల ఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : అయిదు ఎరువుల కర్మాగారాల స్థాపనకు ఆర్థిక మంత్రిత్వశాఖ అనుమతి ఇచ్చింది. ఇందులో నాలుగు ప్రభుత్వ రంగంలోను, ఒకటి సహకార రంగంలో నెలకొల్పబడుతాయి.

మధుర చమురు శుద్ధి కర్మాగారానికి కూడా చమురు సరఫరాకు ఇరాక్‌తో ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లో, ఇంధన నూనె ప్రతిపాదికగల ఈ కర్మాగారాల స్థాపనకు అనుమతి ఇవ్వబడింది.

వీటిలో మూడు కర్మాగారాలు మధుర, పానిపట్, భటిండాలో నెలకొల్పబడతాయి. వీటికు 1300 టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేయగల మిగిలిన రెండు కర్మాగారాలను నెలకొల్పే స్థలం ఇంకా నిర్ణయం కాలేదు.

—:o:—

పరీక్ష ఫీజులు గడువు పొడిగింపునకు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 8 : ఇటీవలి వరకు విద్యా సంస్థలన్నీ మూతపడి ఉన్నందున విద్యార్థులు చెల్లించవలసిన పరీక్షల ఫీజులు, జరిమానా లేకుండా చెల్లించే గడువు పొడిగించాలని ఆంధ్ర ఉపాధ్యాయ కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉపఖండంలో శాంతికి ఈజిప్టు తోడ్పాటు

భుట్టో విజ్ఞప్తి

కరాచీ, ఏప్రిల్ 8 : భారత ఉపఖండంలో సంఘర్షణల పరిష్కారానికి ఈజిప్టు తమకులుకుబడిని ఉపయోగించాలని 'ఆల్‌అహ్రామ్' అనే పత్రిక అధికార పత్రికకు సంపాదకుడు, పలుకుబడిగల వ్యక్తి అయిన శ్రీ హెయికల్ సూచించారు.

పాకిస్తాన్—భారత్ మధ్య, పాకిస్తాన్ బంగ్లాదేశ్ మధ్య గల వివాదాల పరిష్కారానికి వీటో ఒకటి చేయగల స్థితిలో ఈజిప్టు వున్నదని ఇటీవల తాము శ్రీ భుట్టోను కలుసుకున్నప్పుడు అయన అన్నారని శ్రీ హెయికల్ తమ పత్రికలో వ్రాశారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి తాము సిద్ధంగా వున్నామని, దానిముందుగా పరిష్కరించవలసిన సమస్యలున్నాయని శ్రీ భుట్టో చెప్పినట్లు అయన తెలియజేశారు.

సిమ్లా సభ తర్వాత తాము రావల్పిండి తిరిగి వచ్చి బంగ్లాదేశ్ గురించి గుర్తించి తమ పార్టీ నాయకులలో చర్చించామని,ఇప్పుడు బంగ్లాదేశ్‌ను గుర్తిస్తే వచ్చే వినాశనాన్ని ఎదుర్కొనజాలమని వారు అన్నారని, శ్రీ భుట్టో తెలిపినట్లు శ్రీ హెయికల్ అన్నారు.

—:o:—

హైదరాబాద్, ఏప్రిల్ 8 : కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రమారామయ్య ఏప్రిల్ 14వ తేదీ ఉదయం బొంబాయి నుంచి విమానంలో హైదరాబాద్ వస్తారు. మరువాడు విమానంలో ఢిల్లీ వెడతారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడు లేక్‌వ్యూ అతిథి గృహములో బస చేస్తారు.

సిక్కిం ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

ప్రధాని శ్రీమతి గాంధికి తిరుగుబాటుదారుల కార్యాచరణ సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

గాంగ్‌టక్, ఏప్రిల్ 8 : పంగ్‌ఫోలా—రాజేపూర్ ప్రాంతంనుంచి వెలాదిజనం గాంగ్‌టక్‌కు బయ మన్నట్టు తరుణంలో గాంగ్‌టక్ వీధులలో నిన్న ఉదయం సైనికులు గస్తు తిరిగారు.

చోగ్యాల్ అధ్యక్షునిపై పెక్కు జాతీయ సేవకులను, ప్రత్యేకించి రెడోక్, పిల్లిగడ్డలు ప్రాంతాలలోని పోలీసు సేవకులను సైనికులు నిర్బంధిస్తున్నారు. సిక్కింలోని వివిధ ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారులన్నీ వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు.

గాంగ్‌టక్‌బజారుప్రాంతంలో నిషేధాజ్ఞలు ఉపసంహరించబడ్డాయి. ఇండియా హౌస్‌లో తలదాచుకున్న కార్యాచరణ సంఘం నాయకులు గాంగ్‌టక్‌కు వచ్చే ప్రదర్శనలను కలుసుకుందుకు రాజేపూర్ వెళ్లారు.

దర్బార్ ఉద్యోగులు ఎదురు తిరిగి ప్రదర్శనలతో కలశారని, కొన్ని ప్రాంతాలలో పరిపాలనా వ్యవస్థ విచ్ఛిన్నమైనదని సిక్కిం పత్రికలు,దక్షిణ ప్రాంతాలనుంచి అందినవార్తలు తెల్పుతున్నాయి.

కొన్ని ప్రాంతాలు సంయుక్త కార్యాచరణ సంఘం పట్ల విధేయతకల సిక్కిం యువజన కాంగ్రెసు వాలంటీర్లు ఆదేశం క్రిందకు వచ్చినవని, ఎదురు తిరిగిన దర్బార్ అధికారులు పిరికి తోడ్పడుతున్నారని వార్తలు అందాయి.

కార్యాచరణ సంఘంతో సంప్రదింపులు జరుపవలసిందనీ, లేకపోతే తాము ఉద్యోగాల నుంచి నిష్ప క్రమించగలమనీ ఈ అధికారులు చోగ్యాల్‌కు విజ్ఞప్తిచేసినట్లు తెలిసింది.

ఇది ఇలా ఉండగా యథాస్థితి కొనసాగాలన్న పైకారిలో ఉన్నట్లు భావించబడుతున్న సిక్కిం జాతీయ పార్టీ ప్రతినిధివర్గం రాజకీయ అధికారి శ్రీ కె. ఎన్. బాజపాయినిన్

బియ్యం టోకు వాణిజ్యం స్వాధీన పథకం

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంఘం సిఫార్సుల వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8 : ఆంధ్ర ప్రదేశ్‌లో బియ్యం, గోధుమ టోకువాణిజ్యం ప్రభుత్వం స్వాధీనం విషయంలో జాగ్రత్తతో కూడిన వైఖరిని అవలంబించి,మూడు దశలలో దీనిని పూర్తి చేయాలని ఈ విషయం పరిశీలనకు రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సంఘం సిఫార్సు చేసింది.

భారత ఆహార సంస్థ మాజీమేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. ఎరసింహం అధ్యక్షుడుగా హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీకి డైరెక్టర్ డాక్టర్ బల్వంతరెడ్డి, ఆనంతపురం జిల్లాఎనిషిత్ ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటనారాయణ సభ్యులుగా బియ్యం, గోధుమల టోకు వాణిజ్యం ప్రభుత్వం స్వాధీనంవల్ల కలిగే నష్టాలను గురించి పరిశీలనకు, తగు సిఫార్సులు చేయడానికి గత జనవరిలో రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన ఈ సంఘం నిన్న తన నివేదికను గవర్నర్ నలపోదారు శ్రీ వి. కె. రావుకు సమర్పించింది. శ్రీ వి.కె. రావుతో పాటు, సివిల్ సప్లయిలశాఖ కమీషనర్ శ్రీ ఇ. వి. రామిరెడ్డి, సివిల్ సప్లయిలశాఖ డైరెక్టర్ శ్రీ వాసు, సంఘ కార్యదర్శి శ్రీ జి. సంతానబాబు కూడా నిన్నటి ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈ సంఘం బియ్యం, గోధుమ టోకు వాణిజ్యం స్వాధీనానికి "తక్షణదశ, మధ్యదశ, అంతిమదశ"అను మూడూ ఈ మొత్తం వ్యవహారంలో లక్షలాది రైతులు, మరి పెక్కుమంది వినియోగదారులకు సంబంధం వున్నది కనుక ఈ వైఖరి అవలంబించడం అవసరమని సూచించింది.

వివిధ దశలలో ఈ క్రింది చర్యలు తీసుకోవాలని సంఘం తన నివేదికలో పేర్కొన్నది.

"తక్షణ దశ :— బియ్యం వ్యవసాయటోకు విక్రేతలను పూర్తిగా విరమింపచాలి. సమర్థవంతమైన రైస్‌మిల్లులను అవసరమైనంతమేరకు మాత్రమే వినియోగించుకోవడం ద్వారా రైస్‌మిల్లింగ్ పరిశ్రమపై గట్టి అదుపు ఏర్పరచాలి. ఉత్పత్తిదారుల నుంచి లెవీసేకరించాలి. గ్రామీణప్రాంతాలలోవారు, అక్షజనాభాకు మించని పట్టణ ప్రాంతాలలోని వినిమయదారులు, చిల్లర వర్తకులు విశ్లేత పరిమితులలో ఉత్పత్తిదారుని నుంచి నేరుగా కొనుగోలుకు అనుమతిస్తారు. లక్షకు పైబడి జనాభాకల అన్ని పట్టణాలలోను చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెడతారు.

మధ్యదశ :— మధ్యదశలో చిల్లర వర్తకులు ఉత్పత్తిదారుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలును నిషేధిస్తారు. వారికి ప్రభుత్వ సంస్థ ద్వారా బియ్యం సప్లయి చేస్తారు. ప్రతి రెవిన్యూగ్రామంలోనూ, రైతువద్ద మార్కెట్ చేయడానికి లభ్యమయ్యే ధాన్యం అంచనాతో కూడిన ఉత్పత్తి రిజిస్టరు ఏర్పాటు చేస్తారు.

చివరిదశ :— చివరి దశలో ప్రభుత్వం మొదటి రెండు దశలలోనూ తాను పొందిన అనుభవాలను పురస్కరించుకొని, వినియోగదారులు ఉత్పత్తిదారుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలుకు అనుమతించాలా! లేక దానిని నిషేధించాలా?అన్న విషయం నిర్ణయిస్తుంది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం బాగా రవాణా అయి, ప్రభుత్వం వద్ద తగినంతగా అవాంతర నిల్వలు వుంటే, ఉత్పత్తి దారులనుంచి వినియోగదారులు స్వల్ప పరిమాణంలకి ధాన్యం కొనుగోలును నిరోధించే అవసరం వుండక పోవచ్చు. అయితే తొలిదశలో ఈ సౌకర్యం దుర్వినియోగమై ధాన్యం స్వేచ్ఛా మార్కెట్‌లోకి స్వల్పంగా వస్తున్నట్టు తేలితే,అపుడు వినియోగదారులకు ఈ విధంగా వ్రయోటేటు విక్రయాన్ని నిషేధించవలసిన అవసరం ఏర్పడ వచ్చు.

పరిపోయినంత మేరకు అవాంతర నిల్వలు రూపొందించాల్సిన ఆవశ్యకతను ఈ సంఘం పేర్కొన్నది.

ఈ సంఘం తోడ రెండు తాత్కాలిక నివేదికలు సమర్పించింది. ఒక నివేదికలో రాష్ట్రంలో మిల్లింగ్‌శక్తి, అవసరమైనదానికంటే ఎక్కువ వున్నందున, రైస్‌మిల్లులు చాలా పనిచేస్తున్నందున, రైస్ మిల్లింగ్ పరిశ్రమను క్రమబద్ధం చేయవలసిన ఆవశ్యకతను సూచించింది. మరొక నివేదికలో ఇరప్, రాబీపంటల నుంచి బియ్యం నిల్వలు తగినంతగా సేకరించాలని, దీనివల్ల తగినంతబియ్యం నిల్వలతో టోకు వాణిజ్యం స్వాధీనం పథకాన్ని ప్రభుత్వం చేపట్టడానికి వీలుకలుగుతుందని తెలిపింది. రాష్ట్రంలో ఇటీవలి ఆందోళనవల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడినా, ఈ సంఘం మూడు నెలల లోపుగా తన నివేదికను సమర్పించింది.

ఈ క్రింది లక్ష్యాలను దృష్టిలోపెట్టుకొని టోకు వాణిజ్యం ప్రభుత్వం స్వాధీనానికి సంబంధించిన సమస్యకు చెందిన అన్ని అంశాలను ఈ సంఘం పరిశీలించింది. చట్టాన్ని వ్యాపారాన్ని ధరలగతిని తొలగించేందుకు వీలుగా మార్కెట్‌కు వచ్చిన మిగులు నిల్వలపై ప్రభుత్వం సమర్థమైన అదుపుకలిగి వుండడం.

2. ఉత్పత్తిని పెంచి, ప్రభుత్వ సంస్థలకు దానిని సరఫరా చేసేందుకు ఉత్పత్తిదారునికి లాభసాటి అయినధర ఇవ్వడం. 3. వినియోగదారులకు సప్లయిలు క్రమబద్ధం చేయడం ప్రజలందరికీ ముఖ్యంగా బీదవర్గాలకు సమాతుకమైన ధరకు సమానంగా పంపిణీ జరిగేట్టు చూడడం. 4. అవసరమైన సమస్త దళారులను తొలగించడం ద్వారా మిల్లింగ్ రవాణా, పంపిణీమెరుగు పరచడం ద్వారాను టోకు వాణిజ్య ఖర్చులలో పొదుపు చేయడం.

టోకు వాణిజ్యం ప్రభుత్వం స్వాధీనం పథకం విజయవంతం కావడానికిగాను తగినంతగా అవాంతర నిల్వలు రూపొందించవలసి వున్నదని ఈ సంఘం పేర్కొన్నది. అయితే కాలంలో ప్రభుత్వం 11 లక్షలటన్నుల మేరకు అవాంతర నిల్వలు సేకరించాలని, ఉత్పత్తి బాగా ఉన్నకాలంలో ఎక్కువ, బాగా లేని కాలంలో తక్కువ సేకరించాలని సిఫార్సు చేసింది. వినిమయదారునికి సప్లయిచేసేసరుకు ధరలో, కొంత అవాంతర నిల్వల నిర్వహణకు అయిఖర్చుకూడా చేరి వుండాలని, మిగిలిన ఖర్చు కేంద్రప్రభుత్వం భరిస్తుందని తెలిపింది.

ఈ టోకు వాణిజ్యం నిర్వహణ విషయంలో భారతఆహార సంస్థ ప్రభుత్వం తరఫున వ్యవహరించాలని ఈ సంఘం సిఫార్సు చేసింది. అయితే భారత్ ఆహార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆహార సంస్థను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించే వ్యక్తి అధ్యక్షుడుగా, సంస్థ నిర్వహణకు బోర్డులో 50 మంది రాష్ట్ర ప్రభుత్వం నియమించే వ్యక్తులతో ఈ సంస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.

రాష్ట్రఆహార సంస్థ సహకార మార్కెటింగ్ సమాఖ్య, కేంద్రగిడ్డంగుల సంస్థ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ సేవలను వినియోగించుకుంటుంది.

రాష్ట్రఆహార సంస్థ రాష్ట్రంలోని అన్నిప్రాంతాలలోను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది. రైతులకు తమ గ్రామానికి 5 మైళ్ళు లేక 8 కిలో మీటర్ల దూరంలో అందుబాటులో వుండే విధంగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాలలో ధాన్యం నాణ్యతను పరీక్ష చేసి, వాటివిబట్టి అక్కడికక్కడ డబ్బు చెల్లిస్తారు. వ్యవసాయధరల నిర్ణాయక సంఘం చేసిన సిఫార్సులను దృష్టిలో పెట్టుకుని ఉత్పత్తిదారులకు లాభదాయకమైన ధరలు చెల్లించాలి. ఈ ధరను నిర్ణయించేటప్పుడు రైతులను ధాన్యం ఉత్పత్తికి ప్రోత్సహించే విధంగాను వారు స్వచ్ఛందంగా ప్రభుత్వ సంస్థ వద్దిన తమ ఉత్పత్తిని తీసుకొని వచ్చేందుకు దోహదం చేసే విధంగాను నిర్ణయించాలి.

తగిన రవాణా, నిల్వల వసతుల ద్వారా పాడువు సాధనకు ఈ సంఘం పెక్కు సిఫార్సులు చేసింది. మార్కెట్‌లో మొత్తం మిగులు బియ్యాన్ని నిల్వ చేయడానికి, 11 లక్షల టన్నుల బియ్యం అవాంతర నిల్వలు సేకరించి నిల్వచేయడానికి ప్రభుత్వరంగంలో తగిన గిడ్డంగి సౌకర్యాలు లేవనీ, అందుచేత భారత ఆహార సంస్థ సహకార సంస్థలు, కేంద్రగిడ్డంగి సంస్థ, రాష్ట్ర గిడ్డంగి సంస్థ ఈ విషయానికి అధిక ప్రాధాన్యమిచ్చి, అదనపు నిల్వ సౌకర్యాలు కల్పించాలని సూచించింది.

రాష్ట్రంలో గోధుమ ఉత్పత్తి చెప్పుకోతగిన పరిమాణంలోలేదని, అందుచేత గోధుమ విక్రయాలను క్రమబద్ధం చేయనవసరం లేదని ఈ సంఘం అభిప్రాయపడింది. అందుచేత ప్రభుత్వం ప్రకటించిన ధరకు రాష్ట్ర ఆహార సంస్థ నేరుగా కొనుగోలు కేంద్రాలకు వ్యవచ్చడంగా ఉత్పత్తిదారు తీసుకువచ్చే గోధుమ కొనుగోలు చేయాలని ఈ సంఘం సిఫార్సు చేసింది.

రాష్ట్రం మొత్తం మీద విడిగా ప్రతి జిల్లాకు వివరమైన ఆహార బడ్జెట్‌లుతయారు చేయాలని, వీటిప్రాతిపదికపై బియ్యం రవాణా, నిల్వకు ఆచరణ సాధ్యమైన పథకాలు రూపొందించ వచ్చునని ఈ సంఘం సిఫార్సు చేసింది. ఎంతమేరకు ఉత్పత్తి అయేది ఎంతమార్కెట్‌అయేది, మిగులు ఎంత, బ్లాకు వారి వినిమయ అవసరాలు, వాటిని ఏవిధంగా తీర్చ సంకల్పించినదీ, ఈ ఆహార బడ్జెట్‌లో పేర్కొనాలని, ఇందుకుగాను, జిల్లారాష్ట్ర స్థాయిలో తగు సాంకేతిక సహాయంతో పాటు సమస్యలు శాఖను పటిష్టం చేయాలని ఈ సంఘం సిఫార్సు చేసింది.

బియ్యం వాణిజ్యంలో కీలకపాత్ర వహించే మిల్లింగ్ పరిశ్రమను క్రమబద్ధం చేసే విషయంలో ఈ సంఘం వివరమైన సిఫార్సులు చేసింది. బియ్యం మిల్లులను 'ఏ', 'బి' తరగతుల కింద విభజిస్తారు. 'ఏ' తరగతి మిల్లులను ప్రభుత్వ సంస్థ కొనుగోలుచేసే "ధాన్యం ఆడడానికి" మాత్రమే వినియోగిస్తారు. "బి" తరగతి మిల్లులు ఉత్పత్తిదారులు, చిల్లర వర్తకులు, వినియోగదారులు కొనుగోలుచేసే ధాన్యం మరపడతాయి. అసమర్థమైన మిల్లులకు లైసెన్సులు ఇవ్వరు.

ఈ ఆహారధాన్యాల టోకు వాణిజ్యంప్రభుత్వ స్వాధీనం పథకంవల్ల కలిగే ప్రయోజనాల విషయంలో ప్రజలలోని అన్నివర్గాలవారికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా అవగాహన కలిగించాలని ఈ సంఘం సూచించింది.ఇందుకుగాను రేడియో, సమాచార, ప్రజాసంబంధాల శాఖ, ఇతర అభివృద్ధి శాఖలు, పంచాయితీ రాజ్య, సహకార సంస్థలు, ఈ పథకం ఎట్టి నమ్మకం గల రాజకీయ పక్షాల సహాయం పొందాలని సూచించింది. అన్నివర్గాల సహకారంతో ఈ పథకం విజయం పొందగలదన్న ఆశాభావాన్ని ఈ సంఘం వ్యక్త పరచింది.

ఆంధ్రలో అరాచకాన్ని, అంతర్యుద్ధాన్ని ప్రోత్సహించకండి

జి. సి. కొండయ్య

(జై ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు)

మార్గం మన గ్యేయాన్ని త్వరగా సాధించుటోడ్పడదని భావిస్తే ప్రత్యామ్నాయ మార్గం ఏమిటి? గత నాలుగు మాసాలుగా ఆంధ్ర ప్రజలు చేపట్టని మార్గమంటూ లేదు. విద్యాలయాలు, ప్రభుత్వ ఆఫీసులు, కోర్టులు, హాస్పిటళ్లు మూతపడ్డాయి. రైళ్ళు, బస్సులు, తంతి—తపాలా సారాల సర్వంతం ఆపివేశారు. పట్టణాలలో మూడు మాసాలు అన్ని వస్తువులూ నిలిపివేశారు. పల్లెలలో భూమి పన్ను ఖజానాకి కట్టడంలేదు. లక్షలాది ప్రజలు నిరాహారదీక్షలు చేశారు. వేలాది పికెటింగులు చేశారు. వదకొండు జిల్లాలలో సి. ఆర్. పి. మారణహోమం జరిగింది. ఇక ఎన్ని బందులు—ఎన్ని ప్రదర్శనలు జరిగాయో లెక్కలేదు. నిజానికి అన్ని రకాల ప్రజాస్వామ్య పద్ధతులూ జరిగాయి. ఒక్క సాయుధ పోరాటం మినహా అన్నీ జరిగినాయి. యీ రకమయిన పోరాటాలు దీర్ఘకాలం జరవలేవు. రోడ్డు—రైలు—తంతి—తపాలా ఆమాటకొస్తే విద్యాలయాలు—ప్రభుత్వ ఆఫీసులూ శాశ్వతంగా ముయ్యలేమని—ప్రభుత్వాని కెంత నష్టమో ప్రజలకూ అంతే నష్టం కావున అలసిపోయిన ప్రజలు తిరిగి ఆ పద్ధతుల వెంటనే చేపట్టక పోవచ్చును. కావున ప్రత్యామ్నాయ పోరాట పద్ధతులేమిటి? ఢిల్లీ మటూ తిరగడాలు—దీర్ఘకాల సంభాషణలూ అయిపోయ్యాయి. ప్రయోజనం లేకపోయినప్పుడు రాజీనామాలు మనకో తీవ్ర పోరాట పద్ధతి అవుతుంది. ప్రజా ప్రతినిధులు రాజీనామాలతో కూడా గ్రామాలలో పన్నుల నిరాకరణ—అందు కనవరమైన ప్రతిఘటనా శక్తిని పెంపొందించుకుని ప్రత్యక్ష పోరాటాన్ని ఉధృతం చెయ్యవచ్చును. మొదట పట్టణాలనుండి ప్రారంభమైన యీ ఉద్యమం యీపాటి పల్లెలనుండి ఉధృతమై పట్టణాలను చుట్టు ముట్టుతుంది. ఒరిస్సా—బొంబాయిలలో తల బొప్పికట్టి కుములుతున్న ఢిల్లీ, ఆంధ్రలో తమ పార్టీ రక్షణకయినా రాష్ట్ర విభజనకు ఒప్పుకొనడమో—లేక రిఫరెండం పెట్టడమో జరిగితే ప్రజలు తిరిగి త్యాగం చేయవలసిన అవసరం ఉండదు. వీటికి వేటికీ కదలకుంటే పోరాటం దీర్ఘకాల గమనం అవుతుంది. అంతేకాని రాష్ట్రవాంచను ఆంధ్రులు వదిలే లేదు. ఢిల్లీని మరచిపొయ్యేదీ వుండదు. ప్రజాస్వామ్యం—ఎలక్షన్లూ అంటూ యీ దేశంలోవుంటే నేటి అధికారవర్గం దానికి అండగావుండే వర్గాలు ఆంధ్రలో జరిగిన మారణ హోమాన్ని మరవదు. కష్టనష్టాలకూ కారణమైన వారిని ప్రజలు ఎన్నికల్లో చూస్తారు. రాష్ట్ర సమస్య అప్పుడయినా ఎన్నికల సమస్య అవుతుంది. రాష్ట్రం సాధిస్తారు. ఆ స్థితికి సమస్యను జారనివ్వడమో—సత్వర పరిష్కారానికి తగిన సాహసం—త్యాగం వాయుకత్వం ప్రదర్శించడమా అనే విషయం సీనియర్‌గా ఆలోచించినప్పుడు రాజీనామా సమస్య కీలకమార్గమవుతుంది.

కాంగ్రెసువారు కొత్త పార్టీ పెట్టితే అంతా పరిష్కారమవుతుందని కొందరి నమ్మకం లాగుంది. అంటే మరొక ప్రతిపక్షం అన్నమాట. అంతమాత్రంలోనే రాష్ట్రం వస్తే అది తెలికయిన విషయం. కాంగ్రెసు పార్టీలో ఎక్కువ మంది శాసన సభ్యులు వున్నారు. కావున వారితో కొత్త పార్టీ ఏర్పడితే ఢిల్లీ భయపడి రాష్ట్రం ఇస్తుందని దీని అర్థం అయివుండవచ్చు. లేక కాంగ్రెసు కొత్త పార్టీ రాకతో ఆంధ్రలో అదృశ్యమవుతుంది కావున ఢిల్లీ భయపడి రాష్ట్రం ఇచ్చి వీరితో రాజీపడి ప్రత్యేకరాష్ట్రంలో తిరిగి తన పార్టీ అధికారానికి వచ్చేట్లు చేస్తుంది. కావున గుడ్డ నలగకుండా రాష్ట్రం వస్తుంది. అధికారమూ దక్కుతుంది అనే అభిప్రాయం ఇందులో వుండవచ్చును. ఎట్లయినా రాష్ట్రం రావడం ప్రజల ఘోష కావున ఇట్లా వచ్చినా మంచిదే. కాని అది సంభవమా? ఢిల్లీ ట్రిప్పులూ—సంభాషణలూ—పనూ చేశాలు నాయిదాలూ చేస్తూ ఉద్యమం నీరు గార్చితే అది తిరిగి ఉవ్వెత్తున రాకపోవచ్చునని—యీలోపున ప్రజా ఉద్యమ ధాటికి తట్టుకోలేక ప్రత్యేకరాష్ట్రం కావాలన్నామని లోపాయకారిగా చెప్పుకొనే శాసన సభ్యులపై పత్తిడి చేరుతుందని—లేక వారిని సంతృప్తి పరచనుఏవో నవరణలు వివరణలుచేసి సమైక్య రాష్ట్ర వధకానికి వారిని మళ్ళుకోవచ్చుననే ఢిల్లీ వధకానికి ఇది సమాధానం కాగలదా?

సమైక్యత పేరుతో మితవాద కమ్యూనిస్టులతో మిలాకతయి చాలా ప్రాంతాలలో టెర్రర్ కార్యక్రమం ప్రారంభమైంది. ఏ పేరుతోనయినా వారు సభలూ—సమావేశాలూ పెటు కుని వారి అభిప్రాయాలను ప్రజలకు వివరించుకోవచ్చు. ఆవిరంగా నడిస్తే ఐంగ పడవలసిన అవసరంలేదు. కాని నడుస్తున్న దేమిటి?. మారణ ఆయుధాలతో పూరేగింపులు—బరిశలకు జండాలు తగిలించి సోడాబుడ్డు, ఇనుప గొలుసులు నడుములకు కట్టుకుని చేతి బాంబులు వారేవినరుకుని దవుర్జన్యాలకు తలపడడం రాష్ట్ర కోరిక సర్వ ప్రజల కోరికయినప్పుడు దానిని పర్వ కోరికగా చిత్రించి పర్వ కలహంగా మార్చను కుతంత్రాలుపన్నడం వీరి పూరేగింపులకు—సభలకుముందు గవర్నరు రాకముందు ఆ మార్గంలో పెద్ద మనుషులను బ్రిటిషువారు ఆరెస్టు చేసినట్లు ప్రత్యేకవాదుల నిర్బంధించడం లాంటి చర్యలు అంతః కలహాన్ని అరాచకాన్ని, రక్తపాతాన్ని అధికారయుతంగా ప్రోత్సహించడంకాదా? యీ దోరణిలో పడిన ఢిల్లీ కొత్త పార్టీకి లొంగుతుందా అనేది రాష్ట్ర వాంచను నిష్కాలంకంగా నిజాయతీగా ఆలోచించేవారు అంచనా వెయ్యవలసిన విషయం. పోరాటం అనేక మార్గాలు పట్టవచ్చు. ఆలస్యం కావచ్చు. మానసిక గాయాలకు—అమానవీయకు అపూర్వ త్యాగాలకు గురి అయిన ఆంధ్రులు నేడు కాకుంటే—రేపు రాష్ట్రాన్ని సాధిస్తారు. దాని కనుసరమైన త్యాగాన్ని చేస్తారు. అల్ప దీర్ఘకాల గమనంలో కాకుండా త్వరితగతిని రాష్ట్ర సాధనకు రాజ్యాంగ ప్రతిష్టంభనకు మన శాసన సభ్యులు ఎందుకు వెనకాడాలో అర్థం కాదు. వారి త్యాగంతో వాతావరణం మారుతుంది. ఢిల్లీ కుట్రలు పమ్మయి సమైక్యత పేరుతో ఆంధ్రలో సాగించనున్న అరాచకాన్ని ఎదుర్కొనను ప్రజలకు నైతిక ధైర్యం లభించి, రాష్ట్ర సమస్య త్వరితంగా పరిష్కారం కావచ్చును. కావున శాసన సభ్యుల రాజీనామాలు ప్రత్యేక రాష్ట్ర పోరాట పద్ధతిలో ఒక భాగంగా ఆలోచించితే అతి కీలకమైన దెబ్బగా వాడవచ్చును. దీనిని పిక్షికంగా వ్యక్తిగతంగా ఆలోచించడం ప్రయోజనాలు, ఆపాయాలు వెతకడం సరికాదు. రాష్ట్ర సాధనకు ఆ పద్ధతి పనికిరాదనుకుంటే మరో మార్గం సూచించవచ్చును. అదయినా పత్తిడితో—బెదరింపులతో రాజీనామాలు జరుగుతాడు. చిత్తశుద్ధితో ప్రజా ప్రతినిధులుగా ప్రజల యెడల తమకున్న నైతిక బాధ్యతతో—సత్వర పరిష్కారానికి ఇది తోడ్పడుతుందని వారికి వారు విశ్వసించి ముందుకు రావాలేకాని—ఆగడంలో ప్రయోజనం ఉండదు. అది చీకటికలు సమైక్యవాదుల భయంకూడా తోడ్పడవచ్చును.

[అయిపోయింది]

పాఠకులలేఖలు

నేటి ఆవశ్యకత

ఆర్యా,

శ్రీమతి ఇందిరాగాంధిగారు మొన్న మొన్నటివరకు ప్రశాంత పరిస్థితులలో మాత్రమే ఏ సమస్యనైనా పరిష్కరించటానికి వీలు గలుగుతుందని వక్కాణించారు. ఇప్పుడు ఆ పరిస్థితులు ఏర్పడినవి. శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు చర్చలకు ఢిల్లీ వెళ్లారు. కాని సమస్యమాత్రం పరిష్కారము గాలేదు. శర్మ గారే మో నిర్ణయానికి గడువు లేదన్నారు. అంటే బహుశః కొన్ని నెలలో, సంవత్సరాలో, దీనిని బట్టి ఆంధ్ర ప్రజలు ఆరంభశూరులని, ఆంధ్ర సమస్యను తొందరలో పరిష్కరించకపోయినా వీమీగాదని కేంద్ర నాయకులు భావించినట్లు కనపడుతోంది. కావున ఆంధ్ర ప్రజలు కేంద్ర నాయకులకు తగిన గుణ పాఠము జెప్పవలసిన సమయము ఆసన్నమైనది.

శ్రీ సుబ్బారెడ్డి గారికి కాంగ్రెసు పార్టీపై మమకారము పోయినట్లు కనిపిస్తోంది. పార్టీ ముఖ్యమా, లేక ఆశయమా, కాబట్టి యిప్పుడు మన ప్రజా ప్రతినిధులు అనగా ఎం. పి. లు, ఎం.ఎల్. ఏ.లు, ఎం.ఎల్.సి. లు తమ పదవులకు రాజీనామా చేసి మళ్లా ఎన్నికలు జరుపుటకు వీలు గల్పించాలి. అప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడించగలరు. కాంగ్రెసు పార్టీకి జెబ్బ కొడితేగాని కేంద్ర నాయకులకు కనువిప్పుగాదు. అప్పుడే ప్రత్యేక రాష్ట్రము రావటము ఖాయము.

ఎ. వి. రావు,
జూనియర్ ఇంజనీరు,
29—36—65
మార్కాపురావుపేట,
విజయవాడ—2.

అవాంఛితమూ, బాధ్యతారహితము

ఆర్యా, 21—3—1973 నాడు రాజ్యసభలో ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్టుపై చర్చజరిగినది. రాజ్యసభ సభ్యుల మొత్తము సంఖ్య 243. కాగా దీనికి హాజరయిన గౌరవ నీయులైన సభ్యులు 15 గురు మాత్రమే. అందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఒక్కరేనట. అసలే ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్రపతి పరిపాలనపేరిట ప్రజాస్వామ్యాన్ని అంతం చేసినారు. ఇట్టి తరుణములో పార్లమెంటులో జరిగిన బడ్జెట్ చర్చ లాంఛనప్రాయంగా ప్రారంభమయి ముగిసినది. కనీసము ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన సభ్యులందరు హాజరయినచో సభకును, ప్రజాస్వామ్యమునకును ఒక్కింత నిండుదనము తెచ్చిన వారై యుండెడివారు. రాష్ట్రములో ప్రభుత్వమే లేదు. ప్రజాస్వామ్య మసలే లేదు అని చీటికి మాటికి అనేవారు ఏమయినవారో, ఒక్క సభ్యుడు లక్షలమంది ప్రతినిధి అని మరిచారు.

వీరికొసమగు నెలసరి జీతము, ఇతర సౌకర్యార్థములకగు మొత్తములనే కాక దిన బత్తెములను కూడా ఈ ప్రజలే భరిస్తున్నారు. ఏమయినా ఇది బాధ్యతారహితమయినది, క్షమించదగినదిని. కనీసము ఇకముందయినా ఇలాటి తప్పులు జరుగకుండా మన గౌరవ సభ్యులు చూడగలరని ఆసిస్తున్నాను.

విశ్వనాథం శంకరయ్య,
గుహవరున సంఖ్య 23.6.1012
శాలిబండ, హైదరాబాదు—500002

విజ్ఞప్తి

ఆర్యా, ఎన్.జి.వో. లు 108 రోజులు వారిత్యాత్మకమైన సమ్మెచేసి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి జీవాన్నిచ్చారు. విశేషమైన సంసార భారంతో నిస్సహాయులై ఆకాశాన్నంటుతున్న ధరలరోజులలో కేవలం ప్రత్యేక రాష్ట్రం కోసం మహోన్నతమైన దీక్షతో త్యాగం చేశారు. సమాజంలో యీ ఉద్యమ కారణంగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా నష్టపోయారు. కాని ప్రభుత్వోద్యోగులు తక్కువ మధ్య తరగతి,లోయర్ మిడిల్ క్లాస్‌కి ప్రతీకలు. చాలామందికి కేవలం ఉద్యోగమే జీవనాధారం. ఇంత కాలం వోర్మితో సమ్మెచేసి, యీనాడు తమ నాలుగు మాసాల వేతనాలను కూడా కోల్పోయారు. చివరకు అడ్వాన్సుగా మాత్రమే ప్రభుత్వం వీరికి సహాయం చేయడానికి సిద్ధ పడడం చాలావిచారకరం.

ఉద్యమ నాయకులు ప్రత్యేకరాష్ట్రావతరణ తోటే ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాలకు భంగం కలగని విధంగా సహాయం చేస్తామని ప్రకటించి, యీనాడు వారు జీతాలను కోల్పో తుంటే మమనం మౌటం వడం, చాలా దురదృష్టకరం. గర్హనీయం.

ప్రభుత్వోద్యోగుల నాయకులు గూడా తమ జీతముల చోల్పాంపు విషయమై యింకనూ ప్రయత్నించి ప్రభుత్వమును ఒప్పిస్తే బాగుంటుంది. ఏమైనా ఎన్.జి.ఒ.లకు యింకా ప్రజలైతేనేమి, ప్రభుత్వమైతే నేమి, యితోధికంగా సహాయపడాలి. ఎన్. జి. ఒ. ల తాగము పుదాత్తమైనది. అత్యున్నతమైనది. ఎం. ఎల్. ఏ.ల మంత్రి పదవులకు బదలంతము మీద రాజీనామాలు చేయడమే మహా గొప్ప త్యాగాలుగా ప్రకటించు కుంటున్నవారు—శ్రీమంతులైన వీరిలో పెక్కుమంది, యీ ఎన్ జి.ఒ ల ఆదర్శ భావాలకు, దృఢ దీక్షకు, త్యాగ బుద్ధికి తలవంచవలసినదే

ఎన్. జి ఒ.ల దీక్షాదానం పూరికినే పోదు. వృధాగాదు. వారి తీవ్రకృషికి ఫలితం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం త్వరలోనే సిద్ధించగలదు. ఆలస్యమైన అవశ్యంగాదు. వారికివే నా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

చిలకపాటి వీరరాఘవాచార్య,
లెక్చరర్, శాతవాహన కాలేజి
విజయవాడ—3

కెమిస్ట్రీ లెక్చరర్ లేదు

ఆర్యా,

మా గవర్నమెంటు జూనియర్ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్ లేదు. ఇది విద్యార్థులకు చాలా కష్టముగా ఉన్నది. ఆంధ్రా స్ట్రయిక్ వల్ల యిప్పుడే పాఠాలు సరిగ్గా జరుగలేదు. ప్రాక్టికల్స్ త్వరగా కావడం లేదు. లెక్చరర్ లేకుంటే పాఠాలు ఎలా అర్థమవుతాయి? పబ్లిక్‌పరీక్షలు, ప్రాక్టికల్ ఎగ్జామినేషన్లు మాత్రం అనుకున్న టైంలో జరుగుతాయి. కెమిస్ట్రి లెక్చరర్ వస్తే మా యిబ్బంది తీరుతుంది.

పి. పిచ్చయ్య,
సీనియర్ ఇంటర్.
గ. జా. కాలేజి,
యమ్మిగనూర్,
కర్నూలు. (జిల్లా)

గుర్తించవలెను

ఆర్యా, యన్. జి. వో. లు ప్రత్యేక ఆంధ్ర కొరకై 108 రోజులు సమ్మె విరమించి నందుకు నా కృతజ్ఞతలు.

ప్రభుత్వమువారు ఈ మధ్య ముల్కీ నిబంధనలు రద్దు కాబడినవని ప్రకటించారు. కానీ, ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిలో గూడ ముల్కీ (ముసలం) ప్రభావము జరుగుచున్నది. నేను మెడిక్ డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్సేంజికి 21—3—1973న వెళ్లినప్పుడు ఆంధ్ర వారిని, ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిలో రిజిస్ట్రేషన్ చేం చు నుటకు 15 సంవత్సరముల "నేటివిటీ" సర్టిఫికేట్ జారీచేస్తున్నారు. ఇతరరాష్ట్రముల నుంచి వచ్చిన వాళ్ళకు కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారుకదా, స్వంతరాష్ట్రంలోని ఆంధ్రులు ఎంప్లాయిమెంట్‌ఎక్సేంజీ ఆఫీసులో రిజిస్ట్రేషన్‌కు అర్హులుకారా? ఇది వారేమి చేసిన పాపము, ఇకనైన, ప్రభుత్వము వారు గుర్తించి ఇటువంటి అన్యాయములు జరుగకుండా చూడ నలసినది.

జై ఆంధ్ర
జి. వెంకటస్వామి, 622—డి.
రాపురం(ఠాపురము.
హైదరాబాద్.

ఉగాదిపండు హయత్‌నగర్‌లో హరిజన గిరిజన కాలికి గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.పి. పటేల్ ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. ఫోటోలో శాసనసభ్యురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ భోజరెడ్డి, సమితి అధ్యక్షుడు శ్రీ సుదర్శనరెడ్డి, పంచాయతీరాజ్యశాఖ కార్యదర్శి శ్రీ టి. లక్ష్మారెడ్డి, జిల్లాకలెక్టరు శ్రీ బి. వి. రామారావు, యితర అధికారులు, హరిజన గిరిజన సభ్యులు వున్నారు

త్రయోదశ సర్గ

శ్రీమద్రామాయణము — సుందరకాండ

శ్రీయామిజాల పద్మనాభస్వామి

విమానాత్తు నసంక్రమ్య
ప్రాకారం హరియూథపః,
హనుమాన్వేగవానాశు
ద్యథా విద్యుద్ఘనాంతరే. 1

మేఘం మీద మెరుపు మెరిసినట్టు మహావేగుడైన హనుమంతుడు విమానం మీంచి ప్రాకారం (చుట్టుగోడ) మీదికి దుమికాడు. (అంత నిత్తుగా పున్న విమానం మీంచి ప్రాకారం మీదికి హనుమంతుడు మెరుపు మెరిసినంత అత్యల్ప కాలంలో దుమికాడు అని చెప్పడానికే 'వేగవాన్' అనే

తెలంగాణా నాయకుల వైఖరి: బి. వి. వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 8 : ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న రాత్రి ఇక్కడ మీర్‌ఆలం చెరువు దగ్గర ఉన్న అతిథి గృహంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజలకోరిక ప్రకారం తాము ప్రత్యేక రాష్ట్రం కోసమే అంకితమయి ఉన్నామని పునరుద్ఘాటించారు.

నిర్బంధమయిన ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణావారు అంగీకరిస్తే ప్రత్యేక రాష్ట్ర వాంఛను వదులుకొంటారా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఆ విషయమై తెలంగాణాలో అందుకు సుముఖులయినవారు వ్యతిరేకులు కలిసి ఒక నిర్ణయానికి వచ్చి దానిని తమ ముందు పెడితే దానిని ప్రజల ముందుంచి, ప్రజలు ఆమోదించినట్లయితే ఆమోదించడం, తిరస్కరిస్తే తిరస్కరించడం చేయగలమన్నారు

బ్రహ్మానందరెడ్డితో సమావేశం

శ్రీ బి వి సుబ్బారెడ్డి ఇక్కడ ఉన్నటు వంటి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిని నేడు కలుసుకొనే అవకాశం కన్పిస్తోంది

శ్రీ బ్రహ్మానందరెడ్డిని నేడు కలుసుకొంటారా అని అడుగగా "నేమకలవడంలేదు ఆయన కలిస్తే కలవచ్చును" అని ఆయన చెప్పారు

శ్రీ మునిస్వామి కమిటీ నివేదిక ఈ నెల 16 లోగా రాగలదని అది వచ్చాక పర్యవళ్య సమావేశంలో పెట్టి ఒక నిర్ణయం గైకొనబడగలదని ఆయన తెలిపారు ఆంధ్రప్రజలు వేర్పాటును కోరుతున్నారో, సమైక్యాన్ని కోరుతున్నారో తెలుసుకోవాలంటే శాసన సభకు ఎన్నో ఖాళీలు ఉన్నాయి కనుక మచ్చుకు ఒక చోట ఉపఎన్నిక జరిపితే ప్రజాభిప్రాయం తెలుస్తుందిగదా అని ఆయన సవాలు విసిరారు

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు విన్నవరాత్రి శ్రీ బి వి ని కలుసుకొన్నారు

సిక్కిం ప్రభుత్వ అధికారులు

ఆందోళనకారుల పక్షాన చేరుతున్నట్లు వార్త

గాంగ్‌టక్, ఏప్రిల్ 8 : సిక్కిం ప్రభుత్వాధికారులు చాలా మంది ఆందోళనకారుల పక్షాన చేరినట్లు పలుచోట్ల ప్రభుత్వ యంత్రాంగం విచ్ఛిన్నమయినట్లు వార్తలు వస్తున్నాయి గాంగ్‌టక్‌లో భారత సైనికులు విల్లు ఉదయం నుంచి పహరా తిరుగుతున్నారు.

రాజకీయ - పరిపాలనా - సంబంధమయిన సంస్కరణలను అమలు పరచవలసిన అవసరం గురించి రాజుకు నచ్చజెప్పవలసిందిగా అనేక మంది సిక్కిం నాయకులు భారత ప్రభానిని కోరుతూ విజ్ఞాపనలు భారత ప్రతినిధి కార్యాలయానికి పంపుతున్నారు

కార్యాచరణ మండలితో సంప్రతింపులు జరపాలి లేదా తాము ప్రభుత్వం మంచి వైదొలగగలమని అనేక మంది అధికారులు చోగ్యాల్‌కు శ్రీముఖం పంపినట్లు తెలిసింది. చోగ్యాల్ నిన్న మధ్యాహ్నం కొంతమంది అధికారులను కార్యాచరణ మండలితో చర్చలకు పంపారని, కాని మండలి నాయకులు చర్చలకు నిరాకరించారని తెలిసింది.

తూర్పు నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్ పదవి

రియర్ అడ్మిరల్ పెరైరా స్వీకారం

విశాఖపట్టణం, ఏప్రిల్ 8 రియర్‌అడ్మిరల్ ఆర్ ఎల్ పెరైరా ఇటీవల తూర్పు నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్ పదవినిస్వీకరించారు

తమ నూతన పదవిని స్వీకరించిన అనంతరం రియర్ అడ్మిరల్ పెరైరా తూర్పు నౌకాదళం ప్రధానాధికారి రియర్‌అడ్మిరల్ కె ఎల్ కులకర్ణిని కలుసుకున్నారు అనంతరం దళంలోని నౌకాధికారులను కూడా ఆయన కలుసుకున్నారు

రియర్ అడ్మిరల్ పెరైరా ప్రస్తుత పదవికి నియమితులయ్యేముందు ఎడిక్ వాసలోని జాతీయరక్షణ అకాడమీ డిప్యూటీ కమాండెంట్‌గా పనిచేశారు.

శ్రీకాకుళం జిల్లాలో

నక్సలైటు కార్యకలాపాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 8 : శ్రీకాకుళం జిల్లాలో తిరిగి నక్సలైటు కార్యకలాపాలు తల ఎత్తుతున్నటు తెలియవస్తున్నది.

ఏజెన్సీ ప్రాంతంలోను బయలు ప్రాంతంలోను పైలావాను అనే వ్యక్తి రోజు గ్రామాలలో సమావేశాలుజరుపుతున్నారనితెలుస్తున్నది.

త్వరలోనో ఆలస్యంగానో ఉద్యమం తల ఎత్తగలదని శ్రీ రాజగోపాలరావు ఎం. పి. అన్నారు. ప్రభుత్వంవారు చేబూనిన కార్యక్రమాలు ప్రభావం గిరిజనుల సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై ప్రభావం కలిగి ఉన్నట్టు గోచరించడంలేదని ఆయన అన్నారు.

అధికార సంస్థలు కూడా కృషి చేయాలన్నారు.

విజయనగరం, ఏప్రిల్ 8 : విజయనగరం న్యాయవాద సంఘం అత్యవసర సమావేశం ఇటీవల జరిగింది. లోక్‌సభలో న్యాయవాదులపై శ్రీ పి. వి. జి. చేసిన విమర్శకు నిరసన తెలియజేశారు. న్యాయవాదులు ఉద్యమంలో ఎలాంటి స్పర్థం లేకుండా పాల్గొన్నారని తెలియజేస్తున్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ హెచ్చరిక

బలప్రయోగ వైఖరికి పాక్ తిరిగి

అంకితమయ్యే సమాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 సంఘర్షణ, బలప్రయోగ విధానాలను పునరుద్ధరించాలన్న వైఖరిని పాకిస్తాన్ తిరిగి అనుసరించే ప్రమాదం ఉన్నదని రక్షణ మంత్రిత్వశాఖ తమ వార్షిక నివేదికలో దెబ్బ ప్రజలను హెచ్చరించింది చైనా విషయంలో పరిస్థితి అస్పష్టంగా ఉన్నదని కూడా రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది

పై అంశాల దృష్ట్యా, హిందూమహాసముద్రంలో పాటాపోటీ దృష్ట్యా భారత దేశం సర్వత్రా సన్నద్ధంగా ఉండవలసిన అగత్యం గలదని రక్షణమంత్రిత్వశాఖ పేర్కొన్నది

ఇంకొక వారం రోజులలో రక్షణ మంత్రిత్వ శాఖ పద్దులపై పార్లమెంటులో చర్చ జరుగనున్న దృష్ట్యా, రక్షణ మంత్రిత్వశాఖ నివేదికను పార్లమెంటు సభ్యులకు పంచిపెట్టారు

భారత ఉపఖండంలో, ఆసియాలో మొత్తం మీద పరిస్థితి మేఘావృతంగా కనబడుతుందని, అయితే అక్కడక్కడా కొన్ని ఆశాకిరణాలు కనబడుతున్నాయని ఆ నివేదికలో పేర్కొన్నారు కొన్ని శక్తులు శత్రువైఖరితో భారత్‌ను చూస్తున్నాయి వీటి మందిరక్షించుకొనటానికి సన్నద్ధమై ఉండాలి అని ఆనివేదికలో పేర్కొన్నారు

కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

విజయవాడ, ఏప్రిల్ 8 : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థకు చైర్మనుగా రెండవసారియు శ్రీ కోపూరి వెంకట సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

జిల్లా గ్రంథాలయ సంస్థ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఎన్నికలను కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె ఎం సుగుణ నిర్వహించారు

శ్రీ కోపూరి వెంకట సుబ్బారావు పేరును పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ప్రతిపాదించగా శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు బలపరచారు ఇతర నామినేషన్లు ఏమీ రానందున శ్రీ కోపూరి వెంకట సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు

జిల్లా గ్రంథాలయ సంస్థ నిబ్బంది సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, శ్రీదుగ్గిరాల త్రివిక్రమరావు ప్రభృతుల ఎన్నికైన శ్రీ కోపూరి వెంకటసుబ్బారావును అభినందిస్తూ ప్రసంగించారు కార్యదర్శి శ్రీ కె వి. రమణమూర్తి వందన సమర్పణ చేశారు

మైలవరంలో సామూహిక నిరాహారదీక్ష చేసిన చేనేత కార్మికులు

సంస్థా కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం

కాంగ్రెసు పార్టీపై పోరాటానికి జాతీయ స్థాయిలో ఫ్రంట్

గయ, ఏప్రిల్ 8 దేశంలో ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థ స్థాపనకు ఆవరోధంగా ఉన్న కాంగ్రెసు పార్టీపై పోరాటానికి అన్ని ప్రజాస్వామ్య, సోషలిస్టు, లౌకిక శక్తులుసంఘటితం కావాలని సంస్థాకాంగ్రెసు కార్యవర్గం నిన్న విజ్ఞప్తి చేసింది

నేడు సమావేశం కానున్న విషయ నిర్ణయ సభలో చర్చించటానికి కార్యవర్గం నిన్న యీ తీర్మానాన్ని రూపొందించింది

ఏకధృవధోరణ గల పార్టీలు ఒక ఫ్రంట్‌గా ఏర్పడి అధికార కాంగ్రెసును ప్రతిఘటించనున్న తమ ప్రతిపాదనకు రూపకల్పన యివ్వటానికి తొలివర్యగా కార్యవరం యీ తీర్మానం చేసింది

సోషలిస్టు ప్రగతి సాధించటానికి సత్యాగ్రహంతో సహా ప్రజా ఉద్యమాలను నడపటానికికార్యవర్గానికి అనుమతి యివ్వాలని కూడా మహాసభను యీ తీర్మానంలో కోరారు ప్రజాపోరాటానికి సమాయత్తం కావలసిందిగా రాష్ట్ర విభాగాలకు యీ తీర్మానం ద్వారా ఆదేశాలు పంపుతారు

ఒకే అగ్రరాజ్యంపై ఆధారపడే వైఖరి

భారత ప్రభుత్వం ఒకే అగ్రరాజ్యంపై అధికంగా ఆధారపడుతున్నదని కార్యవర్గం విమర్శించింది ఆ ఒక్క అగ్రరాజ్యంపై ఆధారపడటం ద్వారా దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తున్నది

ప్రపంచ రాజకీయాలలో యీ నాడు గల అస్థిరత దృష్ట్యా భారతదేశం యిదివరకటి కంటే ఖచ్చితంగా విబంధ విధానం అవలంబించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అని కార్యవర్గం స్పష్టం చేసింది

పేదరికం నిర్మూలించగలమని, నిరుద్యోగం నిర్మూలించగలమని చెప్పి వోట్లు అడిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు పార్టీ ఇప్పుడు తన వాగ్దానాలను మర్చిపోయిందని కార్యవర్గం విమర్శించింది

అధికారంలో గల కాంగ్రెసు వైఫల్యాల వలన ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రజాస్వామ్య శక్తిపట్ల ప్రజలలో అపనమ్మకం, చికాకు గలిగాయి అయితే ప్రజల భావాలవల్ల అధికార కాంగ్రెసుకు గౌరవంలేదు ఆ పార్టీకి కావలసిందల్లా అధికారంలో ఉండటమే సోషలిస్టు నినాదాలకు కాంగ్రెసు పార్టీ అవ్రదిష్ట తెచ్చిపెట్టినది అని కార్యవర్గం విమర్శించింది

మంత్రివర్గ వ్యవస్థ నవ్వుపాలైంది

ప్రధానిలో అన్ని అధికారాలు కేంద్రీకరింపబడటంవలనను, పార్లమెంటును లెక్కచేయక పోవటం చేతను మంత్రివర్గ వ్యవస్థ నవ్వుపాలైంది వ్యక్తిపూజ పెరిగిపోవటం చేత అధికారంలో ఉన్న పార్టీలో కూడాప్రజాస్వామ్యం పూర్తిగా లోపించింది అని కార్యవర్గం విమర్శించింది

విద్యుత్ కోత

తమలపాకుల ఎగుమతికి ఇబ్బంది

చీరాల, ఏప్రిల్ 8 ప్రత్యేకాంధ్ర ఉద్యమం సందర్భంగా బాపట్ల తాలూకా చింతలపూడి, మాచవరం, అప్పికట్ల గ్రామాల స్త్రీలు రైళ్ళను అడ్డుకుంటి, రోడ్లమీద నిరాహారదీక్షలు జరిపి, రోడ్డు రవాణాను స్తంభింపచేసి నూతన అధ్యాయం సృష్టించారు దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన మాచవరం తమలపాకుల ఎగుమతి స్తంభించినందువలన ఆ గ్రామాలలోని ఆందోళన అంతటా ప్రాకిపోయింది

అక్కడి నుండి దేశం నలుమూలలకు ఎగుమతి కాబడే తమలపాకుల పరిశ్రమ ప్రస్తుతం యిబ్బందికి గురయింది. మామూలుగా ఎగుమతి కాబడేదానిలో సగంకూడా ఎగుమతి చేయలేని పరిస్థితులు కలిగాయి ఉత్పత్తి కూడా చాలా తగ్గిపోయింది దీనికి కారణం విద్యుత్ కోత అని చెప్పుతున్నారు

బాపట్ల తాలూకాలోని మాచవరం, చింతలపూడి, ములుకుదురు, వల్లభరావుపాలెం కనుకుర్తి, పొన్నూరు, విడుబ్రోలు, దండమూడి, మోదుకూరు, రేపల్లె తాలూకాలోని ఆలూరు గ్రామాల వరకు ప్రాకిపోయి సుమారు ఒక వేయి ఎకరాలలో తమలపాకు సాగు చేస్తున్నారు అనుకూలమైన నీటివసరులు, వాతావరణం వున్నందున ఖచ్చితమలపాకులు మృదువుగా, రుచిగా వుండి, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తమిళనాడు కేరళ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి

ఈ ప్రాంతం నుండి ప్రతిరోజు సుమారు 10 వేల బుట్టలు లారీలలో ఉత్తర భారతానికి, ఒక వేయిబుట్టలు రైలులో దక్షిణ భారతానికి ఎగుమతి కావటమే గాక స్థానిక అవసరాలకు మరొక వేయిబుట్టలు ఖర్చు అవుతుంటాయని తెలుస్తుంది.

ఒక్కొక్క బుట్టలో 3 వేలకుపైగా ఆకులుంటాయని, కొన్ప ప్రదేశంలో గల ఒత్తిడిని బట్టి ఒక్కొక్క బుట్ట ఖరీదు రు. 9/- ల నుండి రు. 21 వరకు పెరుగుతుందని అందువలన ప్రతిరోజు ఖచ్చిట నుండి ఎగుమతి కాబడే తమలపాకులు సుమారు ఒక లక్ష రూపాయలకు పైగా వుంటుందని తెలుస్తుంది.

ఈ ఎగుమతి వ్యాపారం సుమారు 120 కంపెనీలు సాగిస్తున్నాయి. తోటలు పెంచటానికి, బుట్టలు కట్టి ఎగుమతి చేయటానికి సుమారు 5 వేల మంది కార్మికులు పనిచేస్తుంటారు. వారికి ఒక్కొక్కరికి నెలసరి రు. 150లు వరకు ఇవ్వబడుతుంది. వీరుకాక ఇంకొక వెయ్యిమంది దాకా ఆకులు గిల్లుట, గ్రేడువారీ ఎంపిక చేయుట మొదలగు పనులు చేస్తున్నారు. మగవారికి రోజుకు రు. 4లు, ఆడవారికి రు. 2ల కూలి గిడుతుంది.

వీరేగాక ఆకుల ఎగుమతికి కావలసిన బుట్టలు అల్లటానికి సుమారు 150 కుటుంబాలు ఖచ్చిట స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నాయి. దాదాపు వెయిమంది కీబుట్టలు అల్లటం దారా ఉపాధి కల్పించబడుతుంది.

ఈ విధంగా సుమారు 6 వేల దాకా ఆధారపడివున్న తమలపాకుల పరిశ్రమ అంధ్ర ఆందోళన వల్ల 3మాసాలు స్తంభించిపోయింది. జనవరిలో విద్యుత్ సంస్థ ఉద్యోగులు 5 రోజులు సమ్మెచేస్తే చాలా తోటలు ఎండిపోయాయి ఈ తోటలకు మొదటి రోజులలో రోజు మార్చి రోజు, తర్వాత ప్రతి నాలుగు రోజులకు ఒక పర్యాయం నీరు పెట్టవలసి వస్తుంది ఎలక్ట్రికల్ పంపు సెట్లద్వారా నీటిని సరఫరా చేస్తుంటారు అందువలన ఈ పరిశ్రమకు విద్యుత్ సరఫరా చాలా అవసరం

సాధారణంగా తమలపాకులు సాయంత్రం పూట తెక్కింపబడి, బుట్టలలో నీర్పాటు చేయబడి, రాత్రికి రాత్రే ఎగుమతి చేయబడతాయి వీటన్నిటికీ విద్యుత్ సరఫరా చాలా అవసరం

కాని ప్రస్తుతం ప్రభుత్వం విధించిన విద్యుత్‌కోత, ఈ పరిశ్రమకు చాలా ఇబ్బందులు కలుగచేసింది ఎలెక్ట్రికల్ పంపు సెట్లు పూర్తిగా పని చేయలేనందున, చాలినంత నీటిసరఫరా జరగటం లేదు అందువలన తోటలు దెబ్బతిం మున్నారుని తెలుస్తున్నది

దీనికితోడు సాయంత్రం 7 గంటల తర్వాత విద్యుత్ వాడకం మీద నిర్బంధాలున్నందువలన, మిగతా కార్యక్రమాలు కుంటుబడుతున్నాయి

మామూలుగా ఎగుమతిలో సగం కూడా ఎగుమతి కావటం లేదు ఇదే పరిస్థితులు ఇంకా కొనసాగితే, ఈ పరిశ్రమ దెబ్బతినటమే గాక, కొంతమందికి ఉపాధి పోతుందని ఆందోళన చెందుతున్నారు

విద్యుత్‌కోతను కనీసం వ్యవసాయ పరిశ్రమలకు వర్తింప చేయకుండా వుండటం చాలా అవసరమని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నారు

విజయవాడలో టైరులు దొరకక యజమానుల ఇబ్బంది

విజయవాడ, ఏప్రిల్ 8 : విజయవాడలో మోటారు వాహనాల రవాణా కార్యక్రమం అభివృద్ధి చెందుతున్నది. కృష్ణాజిల్లాలోరెండు వేలకు పైగా ట్రక్కులు, బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయని జిల్లా యజమానుల సంఘం వారు తెలియ జేస్తున్నారు.

ఖమ్మంజిల్లా యజమానులకు కూడా ఇక్కడ నుండియే టైరుల సప్లయి చేస్తున్నట్టు తెలుస్తున్నది.

విజయవాడ టైరుల వ్యాపారస్థులసంఘం వారు 1972లో 14311 ట్రక్కు టైరులు పంపిణీ చేసినట్టు తెలుస్తున్నది. అయితే యివి విజయవాడలోని ట్రక్కులకు అరుమానమలుకుకూడా చాలవు. మిగిలినవి బ్లాక్ మార్కెట్‌లో ఖరీదు చేయవలసి వస్తున్నట్టు తెలుస్తున్నది. టైరుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి ప్రభుత్వంగాని టైరుల కంపెనీలుగాని చర్యలు తీసుకోనందుకు పై సంఘంవారు నిరసన తెలియ జేస్తున్నారు.

ఈ బ్లాక్ మార్కెట్ యిలా కొనసాగితే ప్రజలు యిబ్బందులకు గురవుతారన్నారు. టైరుల వ్యాపారస్థులకు లైసెన్సు పద్ధతిని ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని సంఘంవారు సూచించారు.

సరసమైన ధరలకు నూలు సప్లయి చేయాలి

చేనేతవారి సమావేశం అభ్యర్థన

విజయనగరం, ఏప్రిల్ 8 : చేనేతవారి ఇబ్బందుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరిని విశాఖపట్నంజిల్లా చేనేత వారి సంయుక్త సమావేశంలో విమర్శించారు.

విశాఖపట్నంజిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. జగన్నాథరావు సమావేశానికి అధ్యక్షత వహించారు ప్రత్తి ధరలతో సంబంధం లేకుండా జవుళి మిల్లువారు వివిధ రకములయిన నూలులకు తమ యిష్టం వచ్చిన ధరను నిర్ణయించుకొనేటట్లు ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు

ఆంధ్ర ప్రాంతంలో సహకార నూలు మిల్లులు తయారు చేసిన నూలును వివిధ రకములయిన వినియోగదారులకు అందచేయడానికి మొత్తం ఉత్పత్తి ప్రభుత్వం తీసుకోదలచినందని శ్రీ జగన్నాథరావు తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు మిల్లును ప్రారంభించిన వారి ప్రయోజనాల పరిగణనలోకి తీసుకోలేదన్నారు సరసమైన ధరలకు తగినంత నూలు సప్లయి చేయాలని చేనేతవారు ఆందోళన సాగించాలన్నారు

చేనేత వారికి ప్రభుత్వం సహాయం చేయలేకపోయిందని శ్రీ టి రామకృష్ణయ్య అన్నారు

చేనేత సహకార సంఘాలకు, ఇతర చేనేత వారికి నూలు పంపిణీచేసే బాధ్యతను ఎపెక్సు చేనేత సహకార సంఘాలకు అప్పగించాలని అన్నారు

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో చేనేత వారు చాల యిబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రాథమిక సంఘాలకు రావలసిన రు. 8 లక్షలకోసం అనధికారులు కృషి చేయాలని చేనేత అసిస్టెంటు డైరెక్టరు శ్రీ పి. వెంకట్రావు చెప్పారు

దేశంలో నూలు సప్లయి పరిస్థితి మెరుగు అయేవరకు నూలు ఎగుమతిని పరిమితంచేయాలని శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు

సహకార నూలు మిల్లుల సమాఖ్యతో గల నూలు నిల్వలను నేత సహకార సంఘాలకు వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ తీర్మానం చేశారు

చేనేత వారికి ఇతర వృత్తిదారులకు సబ్సిడీ ప్రాతిపదికపై ఆహార ధాన్యాలు సప్లయి చేయాలని కోరారు తూర్పు గోదావరిజిల్లా నుండి విశాఖపట్నం జిల్లాకు ఆహార ధాన్యాల రవాణాను అనుమతించాలన్నారు శ్రీయుతులు ఎన్ యల్లప్పయ్య, ఆర్ మల్లికార్జునరావు, పి సూర్యారావు, బి వెంకట్రామయ్య, బి నరసింహంలు ప్రసంగించారు

శ్రీ వై రామారావు వందన సమర్పణ చేశారు.

మైలవరంలో చేనేతవారి సామూహిక నిరాహారదీక్ష

మైలవరం, ఏప్రిల్ 8 చేనేత పరిశ్రమకు సంబంధించిన నూలు, రంగులు తదితర వస్తువుల ధరలు, నిత్యావసర వస్తువుల ఆహార పదార్థాల ధరల పెరుగుదలకు నిరసనగామైలవరం చేనేత కార్మిక సంఘం సామూహిక నిరాహారదీక్ష జరిపారు

నిరాహారదీక్షలో శ్రీ గణపవరం నంబెరు మాళ్ళు(సంఘం అధ్యక్షుడు) శ్రీ తుమ్మూరు శివరామకృష్ణ(సంఘం కార్యదర్శి) పుంజూరు రామకోటయ్య, పుడతా వెంకటేశ్వరరావు, మసనం విటల్‌రావు, యర్రగుంట వెంకటేశ్వరరావు, బూదాటి సత్యనారాయణ, మసనం సత్యనారాయణ, గోనియానాదిపెట్ట ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ పిట్టల జమలయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీ పరసా రామస్వామి, మైలవరం చేనేత కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ తువ్వా శివరామకృష్ణలు ప్రసంగించారు. ప్రధాన అతిథి శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు ప్రసంగిస్తూ ఆంధ్రోద్యమం వలన ధరలు పెరిగాయని సమైక్యతావాదులైన మాజీ మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని గర్హించారు నూలు ధరలు తగ్గించి సక్రమ పంపిణీ చేయవలసిన అవసరాన్ని, చేనేత సహకార సంఘాల పేరుతో జరుగుతున్న అక్రమాలను అరికట్టవలసిన అవసరాన్ని గుర్తించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ సరీన్‌కు చేనేతవారి విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఏప్రిల్ 8 రోజురోజుకు మింటేనంటుతున్న నూలు ధరల గూర్చి, చేనేత వస్త్రాల నిల్వలు పెరిగిపోవుట గూర్చి, అధిక ధరల గురించి ఆందోళన ప్రకటిస్తూ, తక్షణ సమస్య పరిష్కారానికై చేనేమగ్గపేటకు చెందిన 250 మంది చేనేత పారిశ్రామికులు గవర్నరు సలహాదారు శ్రీ సరీన్‌కు వినతి పత్రం పంపించారు

నూలుధర పెరుగుదలపై వీరు తమ ఆందోళన వెలిబుచ్చారు పరిసర ప్రాంతములలోను, స్థానికముగాను, సుమారు వెయ్యి కుటుంబములకుపైగా చేనేత వృత్తిపనులు మానుకొనవలసిన దుర్భర పరిస్థితి లేర్పడినవన్నారు

నూలు ధరల తగ్గింపుతోపాటు, నిత్యజీవితావసర వస్తువుల ధరలు కూడా తగ్గించుటకై సరీన్ తమ శాయశక్తులా ప్రయత్నించాలని వీరు కోరారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘాలద్వారా తక్కువ రేటుకు నూలు సరఫరా చేయించాలనీ, రిబేటు పద్ధతిని పునరుద్ధరించాలనీ వీరు కోరారు

శ్రీకాకుళం జిల్లాలో చేనేతవారి వలస

విశాఖపట్నం, ఏప్రిల్ 8 శ్రీకాకుళం జిల్లాలోని చేనేతవారు వారి కుటుంబాలు పనిపాటులకోసం ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌రాష్ట్రాలకు తరలి వెడుతున్నాయి. వీరికి భృతి కల్పించడం పునరావాసం కల్పించడం ఆ రాష్ట్రాలకు పీలుపడుతున్నట్లు లేదని లోక్‌సభ సభ్యుడు శ్రీ బి రాజగోపాలరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు శ్రీకాకుళం జిల్లాలో ఉన్న అనావృష్టి పరిస్థితులను శ్రీ రాజగోపాలరావు వివరించారు

వ్యవసాయకూలీలు, సన్నకారురైతులు అనావృష్టివల్ల బాగా దెబ్బతిన్నారన్నారు

ప్రభుత్వం సక్రమంగా నూలు పంపిణీ చేయాలని, రైతులకు సబ్సిడికి వినత్నాలు సప్లయి చేయాలని శ్రీ రాజగోపాలరావు అన్నారు ఇనుకవేలో 'కారంబో' పనిని ప్రభుత్వం చేబూనాలన్నారు

గరివిడి ఫెర్రో అల్లాయిస్‌కు చెందిన ఆరు వేల మంది పనివారు ఆందోళన చెందుతున్నారన్నారు ఎన్నటికప్పుడు వచ్చే ఉత్పర్వులను ప్రభుత్వం అమలు పరచాలన్నారు జిల్లాలో రెవిన్యూ విభాగంవారు పనిచేస్తున్నారన్నారు

శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి

సంక్షేమశాఖకు కొత్త కార్యదర్శి

హైదరాబాద్, ఏప్రిల్ 8 : శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి, విద్యాశాఖ కార్యదర్శి ఉపాధి సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి నియమితులయ్యారు.

శ్రీ ఎం. వి. రాజగోపాల్, విద్యాసలహాదారు, విద్యాశాఖ ఎస్సు— అసోసియేట్ కార్యదర్శిని, విద్యాశాఖ కార్యదర్శిగా నియమించారు.

ఆరోగ్యంగా వుండేందుకుమార దర్శకులు
డా రాయ్ (Govt Regd)
సెక్స్ స్పెషలిస్టు
(గుప్త రోగ నివారణ నిపుణులు)సంప్రదించువేళలు ఉ 8—1,సా 4—9-30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్‌టాకీస్‌ఎదుట, విజయవాడ—3
ఫోన్ . 74658.

ఆపరేషన్ లేకుండానే మొలలు ముడుచుకుపోయేటట్లు చేస్తుంది.



దురదను అరికట్టుతుంది, నిమిషాల్లో బాధను తగ్గిస్తుంది.

అన్ని మందుల దుకాణాలలో 30 గ్రా. ఎక్స్‌ట్రా లార్జ్ పాకెట్లలో 50 గ్రా. జాడీలలో అప్లికేటర్ తో సహా లభ్యమవుతుంది.

ప్రిపరేషన్ హెచ్*
*Regd. User of TM Geoffrey Manners & Co Ltd.
115 PH-81 Tel

టార్చిలకు, ట్రాన్సిస్టర్‌లకు ఆదర్శప్రాయమైనది.

కొత్తపార్టీ ఏర్పాటు : కాంగ్రెస్‌వాదుల భయం

("స్వకీయ విలేఖరి")

ఏలూరు, ఏప్రిల్ 8 వివిధ సంఘాలకు చెందిన 50 మందికి పైగా ప్రతినిధులు నిన్న ఇక్కడ మునుస్వామి సంఘాన్ని కలుసుకొని కొత్త పార్టీ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను తెలియజేశారు జెఎంధ్ర మహిళామండలి పెక్కుమంది వ్యక్తులు వినతి పత్రాలు సమర్పించారు కొత్త పార్టీ ఏర్పాటు విషయంలో చాలా మంది కాంగ్రెసు వాదులు భయపడుతున్నట్లు కన్పిస్తోంది శాసనసభ్యులు శ్రీయుతులు మూర్తిరాజు, వెంకటరావు, కణితి రాములు గన్నమనేని సత్యనారాయణ, ఎం. ఎల్. సి. శ్రీ నెక్కంటి జనార్దనరావు, సమితి అధ్యక్షులు (శ్రీ మృత్యుంజయరావు ముత్తయ్య, గారపాటి చినకవయ్య మాజీ డి. సి. సి. అధ్యక్షుడు చేకూరి వెంకటరాజు, ప్రభృతులు కూడా కమిటీని కలుసుకొన్నారు.

మునుస్వామి సంఘం నిన్న సాయంకాలం కాకినాడు బయలుదేరి వెళ్లింది.

విజయవాడలో సంజీవయ్య వర్ధంతి

విజయవాడ, ఏప్రిల్ 8 : విజయవాడలోని కాంగ్రెసు కార్యకర్తలు శాసన సభ్యుడు శ్రీ డి. రామారావు అధ్యక్షతన సమావేశమై మే 7 న తేదీన ఇక్కడ శ్రీ దామోదరం సంజీవయ్య వర్ధంతి పెద్ద ఎత్తున జరుపడానికి నిశ్చయించారు. ఇందునిమిత్తం ఒకసంఘాన్ని ఏర్పరచారు

శ్రీ ఎం. వి. కృష్ణారావు (మాజీ మంత్రి) అధ్యక్షులు, శ్రీయుతులు డి. రామారావు, శ్రీమతి సరోజిని ఆనంద్‌బాయ్ ఆసీస్‌పాషా, (ఎం. ఎల్. ఎ.లు) వై. రామచారావునాయుడు, కొనాన్. వెంకట్రావు, కోట సుబ్రహ్మణ్యం, వలే గోపయ్య, డాక్టరు కె. మధుసూదనరావు, వనుపులేటి ప్రకాశరావు, ఎలిగేటి రామయ్య, డాక్టర్ ఎన్. సత్యనారాయణ ఉపాధ్యక్షులు శ్రీ జి జోనాథన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ వరబతిన శామ్యూల్ కోశాధికారి. ఈ సందర్భంలో ఒక సావెనీర్‌ను ప్రచురింపనున్నారు

పెద్దాపురం సమితి

జాలరులకు తక్కావీ బుణాలు

పెద్దాపురం, ఏప్రిల్ 8 తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పంతం రాజారావు పెద్దాపురంలోని 20 మంది మత్స్య పరిశ్రామికులకు, కజగపతినగరంలకి 10 మంది మత్స్య పరిశ్రామికులకు ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున త

పొగాకు బోర్డు ఏర్పాటు ప్రతిపాదన

కేంద్రం పరిశీలించగలదని వివరణ

గుంటూరు, ఏప్రిల్ 8 : పొగాకువంటి, అత్యవసర క్రమబద్ధం చేయడానికి పొగాకు బోర్డును త్వరలో ఏర్పాటు చేసే విషయం కేంద్రం పరిశీలిస్తుందని ఎక్సిలారిటీస్ పొగాకు రైతులకు జాతీయ వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ టి. శివరావు తెలిపారు.

ఎక్సిలరేటర్ పొగాకు పంట అభివృద్ధి విషయాలపై సమీక్షించడానికి కేంద్రం నిపుణుల సంఘాలను వేస్తుందని శ్రీ శివరావు తెలిపారు. యాభైఏళ్ళుగా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొనడానికి పొగాకు రైతుల ఆదిరంగల సమావేశానికి పొగాకు రైతుల సంఘం కార్యదర్శి శ్రీ టి. వి. కృష్ణయ్య వెల్లడించారు.

గత సాలూరులు సంవత్సరాలలోను ఎఫ్.సి.ఐ. పొగాకు కనీస ధరలు బయటిగానే ఉన్నాయని కమిటీ వారికి శ్రీ శివయ్య వివరించారు.

కమ్మారకం పొగాకు రైతులందరికీ కొనాలని నిబంధన పెట్టినప్పటికీ ఆదిరాలు తరువాత ట్రేడింగ్‌చేసి అధికలాభాలు ఆర్జిస్తున్నారు.

రైతులకు తక్కువ ధరలు లభించినా ఎక్కువ ధరలకు అధికమొత్తాలు ఎగుమతి కంపెనీలు కొంటున్నాయని వినిపించే అధికారులపక్షాలకు చెప్పుకున్నారని శ్రీ శివయ్య అన్నారు. ఇలాంటి అభ్యాసాన్ని అరికట్టడానికి సమగ్ర మార్గాలు రైతులకు చెప్పుల ద్వారా అభ్యర్థించాలన్నారు.

పొగాకు కంపెనీలు అవసరమైనదానికంటే రైతులు ఎక్కువ పండించే విధంగా ప్రోత్సహిస్తున్నారు. అందువల్ల వారు తక్కువ ధరకు కొనడానికి వీలుగా చేయవచ్చు. అందువల్ల అధికారులు పొగాకు బోర్డును ఏర్పాటు చేయడం అవసరమన్నారు

రైతుల స్థితిలో గ్రేడింగ్ ఒకటి పెడుతుగనుంగా ధరలు నిర్ణయించడం జరుగుతుంది అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. రు బ్రహ్మాణ్యం సూచించారు

పొగాకు అభివృద్ధి శాఖ డైరెక్టరు శ్రీ దుర్గయ్య జి. వాలం జాకర్ ప్రసంగించారు.

ఎరువులు, బోర్డు పొగాకు రైతులు బ్లాక్ మార్కెట్‌లో ఒరీదు చేస్తున్నారని పొగవిత్తులు అధికధరలకు కొంటున్నారని శ్రీ చక్రపాణిరెడ్డి పెర్కొన్నారు

సాల్యూట్—2 పై రష్యన్ పత్రికల మౌనం

మాస్కో, ఏప్రిల్ 8 : సోవియట్ యూనియన్ గత మంగళవారం సాల్యూట్—2 రోదసీ పరిశోధనాగారాన్ని పంపిన తరువాత, త్వరలో కొందరు వ్యోమగాములు ఆ పరిశోధనాగారంలో పని చేయడము సంభవిస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానించినప్పటికీ, సోవియట్ వార్తా సంస్థలు మాత్రం మౌనంగా ఉన్నాయి.

సాల్యూట్—2 పరిశోధనాగారం ప్రగతిని గురించి ఎలాంటి వార్తలు మళ్లీ ప్రకటించబడలేదు

సాధారణంగా సోవియట్ పత్రికలు వ్యోమనౌకల ప్రగతిని ఎప్పటికప్పుడు క్లుప్తంగా తెలుపుతూ ఉండేవి. ఈసారి ఎలాంటి సమాచారం తెలుపక పోవడంవల్ల, పరిణత మొత్తమైన సంఘటన ఏదో జరగబోయేదని పరిశీలకులు భావిస్తున్నారు.

—:o:—

బర్మా నాయకులతో స్వరన్‌సింగ్ చర్చలు

రంగూన్, ఏప్రిల్ 8 : విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్, బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్‌ను మొన్న ఇక్కడ కలుసుకున్నారు.

శ్రీ సింగ్ బర్మా విదేశాంగమంత్రి యుబ్వాన్ సోయ్‌ని, ప్రణాళికా మంత్రి యుల్విన్‌ను కూడా కలుసుకున్నట్లు, అధికారిక వర్గాలు వెల్లడించాయి

వర్గాల వివరాలు ఆ ప్రకటన తెల్పలేదు

మూడు రోజులపాటు అధికార హోదాలో ఎక్కడికైనా మోస్తు ఇక్కడకు ఎచ్చిన శ్రీ స్వరన్‌సింగ్, మొన్న రాత్రి బర్మా విదేశాంగ మంత్రి ఇచ్చిన విందులో పాల్గొన్నారు.

నేడు బర్మా ఎగువ ప్రాంతంలో పర్యటనకు వెళ్లి ఆయన రేపు సాయంత్రం తిరిగి వస్తారు

పాంప్‌లో ఇరాక్ దేశస్థుని హత్య

పారిస్, ఏప్రిల్ 8 : పెర్షియన్ గల్ఫ్ దేశస్థుడొకడు పారిస్ దేశస్థునిపై సాయుధుడై ఇద్దరు వ్యక్తులు తుపాకులతో కాల్పులు జరిపి హత్య చేశారు

మరణించిన వ్యక్తి పాలస్తీనా కమాండో సంస్థలో ప్రముఖ సభ్యుడు ఈయన పేరు వాన్‌సాన్ అమెరికన్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. వీరి పేరు డాక్టరు బర్‌ఆల్— కాబైపే ఈయన కొద్ది వారాల క్రిందట పనిమీద పారిస్ వచ్చారు మొన్న ఉదయం తాను బసచేసిన హోటల్ నుంచి బయటకు రాగానే దుండగులు వెనుక నుంచి కాల్పులు జరిపారు.

బంగ్లాదేశ్‌కు భారత యుద్ధనౌక

ఈ 12న విశాఖలో అప్పగింత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 భారత నౌకాదళం ఏప్రిల్ 12 న లేదా విశాఖపట్నంలో ఒక సముద్ర రక్షణ నౌకను బంగ్లాదేశ్ నౌకాదళానికి అప్పగిస్తుంది

బంగ్లాదేశ్ దాదాపు దశాబ్దకి పైబడి యుద్ధ నౌకలే ప్రస్తుతం దానితో శత్రువులు అమర్చబడిన కొన్ని నదీ నౌకలు మాత్రమే ఉన్నాయి.

40 శతఘ్నులు అమర్చబడి బాగా వేగంగా వెళ్లే 150 టన్నుల నౌకను ఎస్. ఎస్. అక్షయ్ తూర్పు నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్ రియరీ అడ్మిరల్ కె. ఎల్. కులర్ణి, బంగ్లాదేశ్ నౌకాదళ ప్రధానాధికారి కమాండర్ నూరుల్ హక్‌కులప్పగిస్తారు.

ఈ నౌక బంగ్లాదేశ్ నౌకాదళంలో చేరిన తరువాత, దీనికి బి. ఎస్. ఎస్. పద్మ అని పేరు పెడతారు.

కలకత్తాలోని గార్డెన్‌రీచ్ వర్క్‌షాప్‌లో నిర్మించబడిన ఈ నౌక 1971 డిసెంబరు యుద్ధంలో బంగ్లాదేశ్‌తరఫున ప్రముఖ పాత్ర నిర్వహించింది.

భారత నౌకాదళానికి ఇలాంటి నౌకలు ఐదు ఉన్నాయి.

గతంలో పాకిస్తాన్ నౌకాదళం చిట్టగాంగ్ నౌకాస్థావరంలో ఒక డిస్ట్రాయర్ నౌకను ఉంచేది. అయితే 1971 డిసెంబరు 3 న తేదీన యుద్ధం ప్రారంభమయ్యే లోగా ఆ డిస్ట్రాయర్ గాక కరాచీకి తరలించబడింది.

పాకిస్తాన్ కొన్ని నదీ నౌకలను మాత్రమే విడిచిపెట్టింది. వాటిలో మూడు నౌకలను భారత నౌకాదళం ధ్వంసం చేసింది.

రోమ్‌లో పోలీసు అధికారులపై కాల్పులు

రోమ్, ఏప్రిల్ 8: రోమ్‌లో ఒక పోలీస్ సూపరింటెండెంట్ పైనా, ఆయన డ్రైవరు పైనా కొందరు దుండగులు నిన్న సరువరం కాల్పు తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ దాడిలో సూపరింటెండెంట్ పోలీసు అధికారి కూడా గాయపడ్డారు.

డ్రైవరు, జూనియర్ పోలీసు అధికారి పరిస్థితి విషమంగా వున్నదని వైద్యులు చెప్పారు.

కరీనం ముప్పుకు సంబంధ వ్యక్తులైనా ఈ దాడిలో పాల్గొని వుంటారని, వీరు మిలియర్ పోలీసులకు చెందిన వారుగాని లేదా సార్డినియన్ బందిపోటులుగాని అయి వుంటారని పోలీసులు అన్నారు.

ఈ దుండగులను గాలించేందుకు పెద్ద ఎత్తున పోలీసులు హెలికాప్టర్లలోను భారీ వాహనాలలోను బయలు దేరారు.

విమానాశ్రయ వార్షికోత్సవం సందర్భంలో ఏప్రిల్ 1—న పాలం విమానాశ్రయంలో విద్యాసాగర్ అనంతరం పతకాలు పొందినవారితో రాష్ట్రపతి వీవీ గిరి, పి. వి. నరసింహారావు, ఆయనపత్ని సత్యావతి ప్రభృతులు.

కడపలో కాల్పులపై న్యాయ విచారణ

ఎన్. జి. ఓ. ల తరఫున 40 మంది సాక్షులు వున్నట్లు వివరణ

(స్వకీయ విలేఖరి)

కడపు, ఏప్రిల్ 8 కడపులోని ఎన్ జి ఓ తాల్కాలిక హాలు ఎన్ని మార్చి 19న తెదిన జరిగిన పోలీసులు కాల్పులపై, ఎ ఆర్ పి లాఠీ ఛార్జిపై ఏకసభ్యసంఘ న్యాయ విచారణ సంఘం నిన్న ఇక్కడి జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ ప్రారంభించారు ఈ సంఘంసభ్యులుగా సైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది

విచారణ నిన్న ఉదయం 10—30 గంటలకు ప్రారంభమైంది.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రత్యేక న్యాయవాది శ్రీ టి ఎంధ్రశేఖరరెడ్డి న్యాయమూర్తివద్ద హాజరై, సి ఆర్. పి లాఠీ ఛార్జీ, పోలీసు కాల్పులకు సంబంధించి విచారణకు తమ తరఫున హాజరు కావడానికి రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు సమర్పించిన (శ్రీరెడ్డిని) నియమించినట్లు చెప్పారు మార్చి 19వ తేదీ నాటి సి ఆర్ పి లాఠీఛార్జీకి సంబంధించి వాదించడానికి శ్రీ టి ఎం కృష్ణారెడ్డిని నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధించి శ్రీ చంద్రశేఖర రెడ్డి నిన్న ఉదయం 10—30 గంటలకు వైకోర్టు సమీపం మోటరు ఆ సమయం ప్రభుత్వం సి ఆర్ పి తరఫున తాము హాజరు కావడానికి న్యాయమూర్తిని శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రభృతులు విచారణ సంఘం ముందు ప్రత్యేక న్యాయవాది సి ఆర్ పి తరఫున హాజరు కావడం అత్యంతరకరం కాదని న్యాయమూర్తి చెప్పారు

పోలీసు కాల్పులకు ఉత్తర్వు జారీ చేసిన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు లేదా శ్రీ పి గంగులు తరఫున ఎవరయినా హాజరు అవుతున్నారా లని న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి అడిగారు శ్రీ గంగులు తరఫున రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది తాము హాజరు కావలసి వస్తే ఎవరు హాజరు అవుతున్నారో తెలియచేస్తామని న్యాయమూర్తి చెప్పారు

పారిశ్రామిక భద్రత ఆవశ్యకత

శ్రీ జి. వెంకటస్వామి వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 8 దేశంలో విస్తరిస్తున్న సాంకేతికరమైన మార్పులు దృష్ట్యా అదనపు రక్షణలు, భద్రతల ఆవశ్యకతను గురించి కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ జి వెంకటస్వామి నిన్న నొక్కి చెప్పారు

నిన్న ఇక్కడ కార్మికుల ఆరోగ్య భారతీయ సంస్థ 23వ మహాసభకు శ్రీ వెంకటస్వామి ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు బాగా పెరిగినవని, దీనితో కార్మికుల ఆరోగ్య సమస్యలు కొత్త స్వరూపాలను ఏర్పరచుకున్నవని అన్నారు

పారిశ్రామిక భద్రతకు ప్రభుత్వం కానున సంబంధమైన వివిధ చర్యలను తీసుకొని, తగు యంత్రాంగాన్ని నెలకొల్పిందని, ఈ చర్యలను సమర్థంగా అమలు జరపడం ఇప్పుడు కావలసినదని ఆయన అన్నారు ఇది యజమానికి, ఉద్యోగికి మధ్య సహకారం, పారిశ్రామిక భద్రత అవశ్యకతను వారు గుర్తించడంపై ఆధారపడి ఉంటుందన్నారు

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 100 మందికిపైగా ప్రతినిధులు ఈ సభకు హాజరయ్యారు

సంఘటన జరిగిన ప్రాంతాల పరిశీలన

విచారణ సంఘం కార్యదర్శి శ్రీ ఏ సీతారామనారాయణమూర్తి, డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి వి పద్మిరెడ్డి, ఎడిషనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్ పి ద్వివేది, సి ఆర్ పి డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎదిరల్ శ్రీ జి ఎస్ రిడెలో, కడపజిల్లా రెవిన్యూ ఆఫీసర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ టి జి సోలమన్, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పుల్లారెడ్డి, తుపాకికుటుంబ నివాసం శ్రీ అయోధ్య, పత్రికా విలేఖరులు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ప్రత్యేక న్యాయవాది శ్రీ టి ఎంధ్రశేఖర్‌రెడ్డి, కడపజిల్లా ఎన్ జి ఓ ల సంఘం ప్రధాన న్యాయవాది శ్రీ కె ఎంరామయ్య, శ్రీ కె రామమూర్తి ప్రభృతులతో కలసి న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి మార్చి 19న సి ఆర్ పి వారు లాఠీఛార్జీ, కాల్పులు జరిపిన ఎన్ జి ఓ హోంపేజ్ తరిగి ఎదురుగా మాట్లాడి, ప్రధాన లక్ష్యం సరూపకేష్టల ప్రజలకు విష్టణ లభించాలను, కిష్టింపు చర్చలు లేకపోయినా లాఠీఛార్జీ, కాల్పులు జరిపారు సి ఆర్ పి వారిని ప్రశ్నించారు

కడపజిల్లా ఎన్ జి ఓ ల తాల్కాలిక హాలు న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి పరిశీలించారు

ఎన్ జి ఓ ల తరఫున 38 వాంగ్మూలాలు, అఫిడవిట్లు, ప్రముఖ వ్యక్తుల తరఫున 36 వాంగ్మూలాలు ఇవ్వబడ్డాయి ఇందులో ఎక్కువ మంది దాడులు అల్లరులు కాల్పులు దుర్వినియోగపరిచిన పోలీసు, జిల్లా రెవిన్యూ అధికారులు, కాల్పులు జరిపిన సి ఆర్ పి లాఠీఛార్జీ, కాల్పులు జరిపారు సి ఆర్ పి వారిని ప్రశ్నించారు

కడపజిల్లా ఎన్ జి ఓ ల తాల్కాలిక హాలు న్యాయమూర్తి శ్రీ మాధవరెడ్డి పరిశీలించారు

ఆలీఘర్ యూనివర్శిటీని తిరిగి ప్రారంభించవలయాలి

రాష్ట్రపతికి 11 మంది ప్రముఖ ముస్లిం నాయకుల విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 8 : అలీఘర్ ముస్లిం యూనివర్శిటీని తిరిగి తెరిచి మామూలు కార్యకలాపాలను పునరారంభించవలసిందని ఆదేశించవలసిందిగా పై యూనివర్శిటీ "విజిటర్" కూడా అయిన రాష్ట్రపతి శ్రీ వి వి గిరికి, ఇక్కడి ముస్లిం ధర్మశాస్త్ర వ్యవహారాల ముస్లింవర్గసలహా— కోర్డు సమావేశానికి గారు వచ్చి ఉన్న 11 మంది ప్రముఖ ముస్లిం నాయకులు విజ్ఞప్తి చేశారు

వైద్య—చార్టర్ తెల్పిన కారణాలు "ప్రతిపంథా"గా ఉన్నవని విశ్వసించేందుకు ఏకోశానా ఎటువంటి లేవని, ఒక సంయుక్త ప్రకటనలో పై 11 గురు ముస్లిం నాయకులూ పేర్కొన్నారు

యూనివర్శిటీవారు చేసిన కేవలం విద్యా సంబంధమైన, స్థానికమైన లోపాలు, అధికారులు శాంతి నెలకల గమ్యాలు మార్చుటానికి అనువైన విధంగా సి ఆర్ పి పరిపాలన సంస్థయినా సక్రమంగా పనిచేయు స్వార్థపరులు ఎత్తుగడలు మరి పోషిస్తాని వారు పేర్కొన్నారు విజ్ఞప్తి చేశారు

అధికారులు తీసుకున్న చర్యలు విద్యా రంగాల సంబంధ ప్రతి రీతికీ, ప్రధాన స్రవంతిగా లేని పరిస్థితి ఏర్పడుతుంది, నాయకులు పేర్కొన్నారు

హైదరాబాద్, ఏప్రిల్ 8 [illegible] 8 [illegible] 10 వ తేదీ తిరిగి ఢిల్లీ వెళతారు.

సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీల పథకం నత్తనడక

రిజర్వుబ్యాంకు గ్రామీణ సర్వే విభాగం నివేదిక

బొంబాయి, ఏప్రిల్ 8 : 1970 లో రు. 67.50 కోట్ల పెట్టుబడితో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీల పథకం నత్తనడకన సాగిస్తున్నట్లు తెలుస్తున్నదీ.

1972 అక్టోబరు వరకు ప్రభుత్వం మొత్తం తొలుతలో రు. 1306 కోట్ల మాత్రమే ఏజన్సీలకు అందజేసింది వారంలో చెప్పుకోవలంటే ఇది 20 శాతం మాత్రమే అనుకోవచ్చు. ఇందులో సగానికి రు. 8 70 కోట్లను మాత్రమే ఏజన్సీలు ఉపయోగించుకున్నాయి.

వివిధ రాష్ట్రాలలో పన్నెండు రైతులు పోల్చుకుని వారికి సహాయం చేయడానికి పథకం ఉద్దేశించబడింది. ఈ పథకం పల్లవకు సాగిస్తున్నట్లు గ్రామీణ సర్వేలకు సంబంధించిన రిజర్వు బ్యాంకు విభాగం తయారు చేసిన అభివృద్ధి నివేదిక పేర్కొంటోంది. నివేదిక నిన్న ప్రచురించబడింది.

ఈ పథకం చతుర్థ ప్రణాళికలో చేర్చబడింది. ప్రారంభంలో ఆ ప్రణాళిక వ్యవధి 1971—72 సంవత్సరం నుండి మాత్రమే పథకం గడువుపు పరిమితం చేశారు. కాని పథకం చెప్పుకో దగిన స్థాయిలో ముఖ్యంగా సన్నకారు రైతులకు ఋణాల పంపిణీ విషయంలో పని చేయడం మాత్రమే ప్రారంభమైంది. అందువల్ల పథకాన్ని లక్ష్యపెట్టుటతో బడుగువర్గాలలో పూర్తి 1975—76 వరకు కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది.

నివేదిక సమీక్షించిన 1972 అక్టోబరు వరకు 46 సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీలు ఏర్పడ్డాయని తెలుస్తున్నది. ఇవి సహాయ పథకాలలో పాల్గొనడానికి 177512 సన్నకారు రైతులను గుర్తించాయి. కాని వారిలో 32.8 శాతం మాత్రమే సహాయాన్ని స్వీకరించడానికి వీలుగా సహకార రంగంలోని ప్రభుత్వ సంస్థలు రాయడాలు

ప్రభుత్వ పెట్టుబడి లోటు ఎదురైన సందర్భం నిధులను కూడా సన్నకారు రైతులు పోయిన్న ఉపయోగించుకోవడం జరుగుతున్నది

ఆహారధాన్యాల రూపంలో కొంత వేతనం చెల్లింపు

నీరోబాబాజీ సూచన

వార్ధా, ఏప్రిల్ 8 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు వారి జీతాలలో కొంత భాగాన్ని కనీస ధరలకు ఆహారధాన్యాల రూపంలో అందవలని సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే సూచించారు.

జీతాలు ధరలకు తగుమేరకు, ధరలు పెరగడం, నిరంతరం కొనసాగుతుందని ఆయన మహాదేవ దేశాయ సంస్థ నివేదికను గురించి ప్రస్తావిస్తూ పేర్కొన్నారు

గుజరాత్ మాజీ గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వాలు భూమిలేని వారికి భూమిని పంచడం ఆహారధాన్యాల రూపంలో మరాలు చేయాలనియా పద్ధతి రైతులకు, విద్యార్థులకు కూడా సహాయం పడుతుందని ఆచార్య భావే చెప్పారు

హైదరాబాద్, ఏప్రిల్ 8 : శ్రీ జి. వి. లుకోస్, బల్లేరియా రాయబారిగా బాధ్యతలో నియమితులు ఈనెల 10 వ తేదీ న్యూఢిల్లీ విమానాశ్రయం నుంచి విమానంమీద హైదరాబాద్ వస్తున్నారు 13 వ తేదీన ఇక్కడనుంచి విమానం మీద ఢిల్లీ వెళతారు.

దేశాన్ని దుర్బలపరచేస్తున్న ప్రతిపక్షాలు : ప్రధాని విమర్శ

రాయ్‌బరేలి, ఏప్రిల్ 8 : దేశంలో గందరగోళాన్ని సృష్టించి ఆంతరంగిక భద్రతను బలహీన పర్చడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఆరోపించారు.

జిగనస్ క్రాసింగ్‌వద్ద గంగానదిపై వంతెనకు శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ, భారతీయ వ్యవస్థ బలహీనపడి మరొకసారి విదేశీయుల దాడి జరిగితే ఏమవుతుందని ఆమె ప్రజలను ప్రశ్నించారు

టోకు వాణిజ్యం స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయం ప్రజానీకం కోర్కెపై సముచిత పరిశీలన అనంతరం గైకొనబడిందని తెలిపారు టోకు వాణిజ్యం స్వాధీనంవల్ల ధరలు అదుపునకు తోడ్పాటు లభిస్తుందని, వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ఆమె చెప్పారు

"గరీబీ హటావో" నినాదం గురించి ప్రస్తావిస్తూ, దారిద్ర్యాన్ని తొలగించాలంటే ముందుగా క్షేత్రాలు, కర్మాగారాలలో అధిక ఉత్పత్తి, న్యాయంగా అత్యవసర వస్తువుల ఎంపీపీ జరగడం అత్యవసరమని శ్రీమతి గాంధి పేర్కొన్నారు దారిద్ర్యం నెమ్మదిగా, క్రమ క్రమంగా తొలగించబడగలదన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు

దేశరక్షణ వ్యవస్థను పటిష్టం చేయడం అత్యవసరమని, భవిష్యత్తులో ఏమి జరుగుతుందో ఎవరూ చెప్పజాలరని ఆమె అన్నారు

జగనస్ పట్టణమాట్ వద్ద గంగానదిపై నిర్మించే వంతెనకు 37 కోట్ల రూపాయిలు ఖర్చు అవుతుంది మూడు సంవత్సరాలలో నిర్మాణం పూర్తవుతుంది

రాయ్‌బరేలి జిల్లాలో పర్యటన సందర్భంగా శ్రీమతిగాంధి లాల్‌గంజలో జైస్వారా డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన చేశారు ఇక్కడ జనరల్ పోస్టాఫీస్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు

జిగనస్‌వద్ద వంతెన నిర్మాణానికి సాంకేతిక సలహాపై నిర్ణయం జరిగిందని శ్రీమతి గాంధి తెలిపారు ఈ నిర్మాణానికి విరసనగా పి డబ్ల్యు డి ఇన్‌స్పెక్షన్ బంగళా ఎదుట పికెటింగ్ జరిపిన ఒనసంఘం, సంస్థాకాంగ్రెస్ ఎస్ ఎస్ పి ఎక్కాలకు చెందిన 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు

జైస్వారా డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన చేస్తూ, ప్రజలను నిజమైన పౌరులుగా రూపొందించేందుకు ప్రస్తుతం విద్యావ్యవస్థను మారాలని తాము అభిప్రాయపడుతున్నామని శ్రీమతిగాంధి చెప్పారు

విలేఖరుల నిరసన

ప్రధాని పర్యటన వార్తలు పంపడానికి యక్కడకు వచ్చిన కొందరు పత్రికా విలేఖరులు పోలీసుల వైఖరికి నిరసనగా లక్నో తిరిగి వెళ్లారు వారిలో మూడు ఢిల్లీ దిన పత్రికల విలేఖరులు కూడా ఉన్నారు

శ్రీమతిగాంధి ఒకరోడ్డుకు శ్రీ మహావీర్ ప్రసాద్ ద్వివేది (హిందీ సాహిత్యవేత్త) పేరును పెడుతున్న సందర్భంగా జరిగే సభకు ఈ విలేఖరులు ప్రయాణిస్తున్న కారును పోలీసులు వెళ్లనివ్వలేదు

కోరాపుట్టి ప్రాంతంలో బంగారం ఖనిజం లభించే ప్రాంతం

ఉమర్‌కోటవద్ద గుర్తింపు

భువనేశ్వర్, ఏప్రిల్ 8 ఒరిస్సాలోని కోరాపుట్టి జిల్లాలో, ఉమర్‌కోట సమీపాన ఖనిజపు బంగారం లభించే ప్రాంతంలో బంగారం లభించిన గీలు ఉన్నట్లు కనుగొనబడింది

ఈ విషయం నిన్న ఇక్కడకు అధికారపూర్వకంగా అందిన సమాచారంలో తెలియచ్చింది

ప్రతి నెల మధ్యలో ఒరిస్సా రాష్ట్ర గనులశాఖ అధికారులు ప్రాంతీయ ఖనిజ సంపద అన్వేషణ కార్యక్రమం నిర్వహించినప్పుడు యీ ఎంగారం లభ్యతకల రాళ్ళు గల ప్రాంతం కనుగొనటం జరిగింది

ఈ పరిశీలన ఆధారంగా ఇక్కడి రీజియన్ రిసర్చ్ లేబరేటరీ (గనులశాఖ డైరెక్టర్ కార్యాలయానికి సంబంధించింది)లో ఎక్స్ రే చేయించబడినట్లు ఒక అధికారి ప్రతినిధికి తెలియచేశారు.

నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో 104 గ్రామాల విద్యుదీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : గ్రామీణ విద్యుదీకరణ సంస్థద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని మరో రెండు గ్రామీణ విద్యుదీకరణ పథకాలు మంజూరు చేశారు. దీనితో ఆ రాష్ట్రంలో ఈ సంస్థ చేత మంజూరు చేయబడిన విద్యుదీకరణ పథకాల సంఖ్య 25 కి పెరిగింది.

కొత్త పథకాలు నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలలో 104 గ్రామాలను కవర్ చేస్తాయి. ఇందుకోసం కేంద్ర సొమ్ము రు. 79.580 లక్షల రూపాయలు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండళ్లకు అందజేస్తుంది.

నల్గొండ పథకం అయిదేళ్లకోసారి ఆదిలాబాద్ పథకం మూడేళ్లలోగా పూర్తి అవుతాయి. 1140 మంగళవారం 80 లక్షల పరిశ్రమలకు, వ్యవసాయ పరిశ్రమలకు దీని వల్ల విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

చీరాలలో జై ఆంధ్ర పతాకావిష్కరణ

చీరాల, ఏప్రిల్ 8 : పట్టణ కార్యవర్గ సమావేశ ఉపాధ్యక్షులు శ్రీ మేడా నాగేశ్వరరావు శ్రీ సూరిబాబులు గోపాల్ సారురావో ఆధ్వర్యంలో జై—ఆంధ్రపతాకావిష్కరణ గావించినందుకు పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. తరువాత వారిని వదిలివేశారు. సుభాష్‌చంద్రబోసు యువజన సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ నారాయణరావు జై ఆంధ్ర పతాకావిష్కరణ గావించారు. (స్వ. పే)

---

29 వ రోజు